మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY






| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 19.05.2026 | సంపుటి : 01 | సంచిక : 133 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 19.05.2026 | Volume : 01 | Issue : 133 | Pages : 12 | Cost : 2/- |


# ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

- తమిళనాడు అనుసరిస్తున్న విధానం అనుసరణీయం
- రాష్ట్రాలకు కేంద్ర కేబినేట్ కార్యదర్శి సోమనాథన్ సూచన



**హైదరాబాద్,మే 18 :** కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సింపుల్ ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరు గైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్

మిగతా2లో...

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,మే 18 :** భారత్- నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం,

మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- ట్రక్కును ఢీకొన్న కంటెయినర్.. పదిమంది మృతి



**ముంబై,మే 18 :** మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లిఒ బృందందతో వెళుతున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. ముంబై - అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమా చారం అందగానే పోలీసులు సంఘటనా

మిగతా2లో...



# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

**తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం**

**మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,మే 18 :** ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నెలకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్

మిగతా2లో...

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

● కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం ● వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు



**రాయ్‌పూర్,మే 18 :** దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం

మిగతా2లో...

# క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం




2లో






2లో

# మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

- భావితరాలకు భద్రపరచిన అమూల్య వారసత్వ సంపద
- అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి

# ఈపీసెట్ 2026లో ఎంజేపి విద్యార్థుల హవా

● 516 ర్యాంక్ సాధించిన హర్షిణి ● అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు ● ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు ● విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన



**హైదరాబాద్,మే 18 :** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలి అయ్యారు. వీరిలో ఐదువేల లోపు ర్యాంక్

మిగతా2లో...

## నిజామాబాద్‌కు పంగానా మాలు

వివరాలు 2లో

# బండి భగీరథ్‌పై అదనపు సెక్షన్లు

- మరింత పకడ్బందీగా కేసు విచారణ



2లో

# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం





(మొదటి పేజీ తరువాయి)

చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియో లను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూ శాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964 లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయ వాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకె ళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనా పరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

(మొదటి పేజీ తరువాయి)

కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో,

సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు.

# మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

**హైదరాబాద్,మే 18 :** మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్‌లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రో షర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. మంత్రి జూపల్లి మాట్లా డుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదా యాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరా లకు చేరుతాయని అన్నారు.దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టా త్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ. 5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు.

# బండి భగీరథపై అదనపు సెక్షన్లు

**హైదరాబాద్,మే 18 :** పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్‌ఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమా ర్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 అఫ్ బీఎన్‌ఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు.

# క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం

**హైదరాబాద్,మే 18 :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇందులో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నరు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో జరిగిన జుంబా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన మరియు క్రీడా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. 5 కిలోమీటర్ల వాకథాన్ ను జెండా ఊపి మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవి ప్రారంభించారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్పు సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

(మొదటి పేజీ తరువాయి)

సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు,డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

# ఈపీసెట్ 2026లో ఎంజేపి విద్యార్థుల హవా

(మొదటి పేజీ తరువాయి)

46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

# నిజామాబాద్‌కు పంగానామాలు

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే జిల్లాకు మొండిచేయి చూపించారని విమర్శించారు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలేరని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్లు దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసిఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

# అంగరంగ వైభవంగా సరస్వతీ నది అంత్య పుష్కరాల ఏర్పాట్లు

● మే 21 నుంచి జూన్ 1 వరకు అంత్య పుష్కరాలు

మంథని నియోజక వర్గం, మే 18, ప్రజావాణి:సరస్వతి నది అంత్య పుష్కరాలు 2026 మే 21 నుండి జూన్ 1 వరకు జరగనున్నాయి. బృహస్పతి (గురువు) మిథున రాశిలో ఉన్న చివరి 12 రోజులను "అంత్య పుష్కరాలు" అంటారు. గత ఏడాది (2025 మే 15 – 26) సరస్వతి నది ఆది పుష్కరాలు ప్రారంభమవగా, ఈ ఏడాది అంత్య పుష్కరాలతో ఈ నది పుష్కరాల కాలం ముగుస్తుంది.
ఈ అంత్య పుష్కరాల ముఖ్య వివరాలు, వేడుకలు జరిగే ప్రదేశాల సమాచారం కింద ఇవ్వబడింది.ముఖ్యమైన తేదీలు
ప్రారంభం: 21 మే 2026
ముగింపు: 01 జూన్ 2026
మొత్తం రోజులు: 12 రోజులు.పుష్కరాలు జరిగే ముఖ్య క్షేత్రాలు సరస్వతి నది "అంతర్వాహిని" (భూమి లోపల అదృశ్యంగా ప్రవహించే నది) కావడంతో, ఈ క్రింది పవిత్ర సంగమ ప్రాంతాలలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరిస్తారు:



కాళేశ్వరం (తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి క్షేత్రం వద్ద గల త్రివేణి సంగమం (గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల కలయిక) దక్షిణాదిలో ఈ పుష్కరాలకు అత్యంత ప్రసిద్ధి.
ప్రయాగరాజ్ (ఉత్తరప్రదేశ్): గంగా, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానంలో పుణ్యస్నానాలు నిర్వహిస్తారు.
మానా గ్రామం (ఉత్తరాఖండ్): బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామం వద్ద సరస్వతి నది జన్మస్థానంలో (కేశవ్ ప్రయాగ్) భక్తులు స్నానాలు చేస్తారు.
పుష్కర్ (రాజస్థాన్): ఇక్కడి బ్రహ్మ సరస్సు (పుష్కర్ లేక్) వద్ద కూడా ఈ పుష్కర వేడుకలు జరుగుతాయి.
పుష్కరాల విశిష్టత
ఆచారాలు పుణ్యస్నానం: పుష్కర రోజుల్లో త్రివేణి సంగమంలో స్నానం చేయడం వల్ల పూర్వజన్మ పాపాలు తొలగిపోయి, మానసిక ప్రశాంతత, జ్ఞానం లభిస్తాయని భక్తుల నమ్మకం.
పితృ తర్పణాలు: ఈ పవిత్ర సమయంలో నదీ తీరాన పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు వదలడం వల్ల వంశాభివృద్ధి కలుగుతుందని విశ్వసిస్తారు.
విద్యా ఆరాధన: సరస్వతి దేవి చదువుల తల్లి కావడం వల్ల, విద్యార్థులు చదువులో రాణించడానికి ఈ సమయంలో ప్రత్యేక సరస్వతి పూజలు, అక్షరాభ్యాసాలు చేయిస్తారు.
తెలంగాణలోని కాళేశ్వరం క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఘాట్లు, రవాణా,వసతి ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.......

● 22 సంత్సరాల తర్వాత మళ్ళీ ఒక్కటైనా బాల్య మిత్రులు.....



ప్రజావాణి, మోతే మే 18:మోతే మనడలం మామిళ్ళగూడెం గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో 2003-2004 విద్యాసంవత్సరం లో 10వ తరగతి చదువు కున్న విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత వారికి విద్యబుద్దులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయుల తో సమ్మేళనం అయ్యారు. ఈ కార్యక్రమం లో వారి గురువులను ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో స్థిరపడ్డ ప్రతి ఒక్కరు వారి యోగ క్షేమలు తెలుపుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సంతోష కరమైన వాతావరణం లో ఈ రోజును గడిపినారు. ఇట్టి కార్యక్రమం లో ఆనాటి ఉపాధ్యాయులు వెంకటయ్యసార్ , రామకృష్ణసార్ , అశోక్ సార్, తిరుమల మేడమ్, విద్యార్థులు సతీష్ రెడ్డి, క్రాంతి కుమార్, లింగయ్య, లింగరాజు, జ్యోష్న, సావిత్ర, ఉపేంద్ర, లింగరాజు, నాగరాజు,కృష్ణ రెడ్డి, తిరుపతి, సైదులు తదితరులు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేసినారు.

# గుట్ట టూ ఆలేరు విప్ సైకిల్ యాత్ర...

● బైక్ వదిలి సైకిల్ కొన్నే పరిస్థితికి వచ్చాం.
● సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18:సోమవారం రోజు ఉదయం 6 గంటల నుండి యాదగిరిగుట్ట నుండి ఆలేరు వరకు సైకిల్ పై ప్రయాణించిన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. పెట్రోల్ , డీజిల్ ధరలు రోజు రోజుకు పెరుగు తుండటంతో పేద , సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడు తోందని..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలు మళ్లీ సైకిళ్ల పై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.పర్యటనలో భాగంగా ఆయన యాదగిరిగుట్ట మండలం వంగపల్లి మీదుగా ప్రయాణిస్తూ అక్కడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వద్ద కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ,



ధాన్యం కొనుగోలు పార దర్శకంగా , వేగవంతంగా జరిగేలా



అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉండాలని , కొనుగోలు కేంద్రాల్లో లారీలు , తూకం , హమాలీలు వంటి సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హెచ్చరించారు.

# కొత్త పెన్షన్లు మంజూరు ప్రకటనతో అర్హుల్లో చిగురిస్తున్న ఆశలు

● ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆశావాహులు
● ఈసారైనా ఆసరా దక్కేనా?



మంథని నియోజక వర్గం, మే 18, ప్రజావాణి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుమారు రెండు లక్షల మందికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని యోచిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొత్త పెన్షన్ల మంజూరు అంశాన్ని అధికారికంగా ప్రకటించారు. దీంతో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న ఆశావాహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 57 సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించడంతో అర్హులైన వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. కానీ ఏ ఒక్కరికి కూడా పెన్షన్లు మంజూరు కాకపోవడంతో ఆశావాహుల్లో నిరాశే మిగిలింది. ఇప్పుడు ప్రభుత్వ ప్రకటనతో 60 ఏళ్లు పైబడిన వారంతా ఆసరా పెన్షన్ అందుతుందని భరోసాతో ఉన్నారు. జూన్ 2 తారీకు నుంచి ఆసరా పెన్షన్ల దరఖాస్తులు సమర్పించాలని ప్రభుత్వం ప్రకటించింది. కొత్త పెన్షన్ల మంజూరులో జాప్యం చేయకుండా త్వరితగతిన గుర్తించి అర్హులైన వారందరికీ వితంతు, దివ్యాంగుల, వృద్ధాప్య, ఒంటరి మహిళల పెన్షన్లు సకాలంలో గుర్తించి మంజూరు చేయాలని కోరుతున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు







మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 18:అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, ఐటీఐ కళాశాల పరిసర ప్రాంతాల్లో పెద్దపల్లి పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఇటీవల చోటు చేసుకుంటున్న వరుస దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా ప్రయాణికుల సామాన్లు, అనుమానిత ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే లక్ష్యంగా కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతర తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.నేరాల నియంత్రణతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణరావుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రమైన ఆంధ్ర ప్రదేశ్‌శ్రీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నేతృతంలో సమగ్ర పరిశుద్ధ వ్యర్థనాలను నిర్వహణ






ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే. 18.పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం పంచాయతీలోని ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ అనేది రాష్ట్ర ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నేతృత్యంలో ఒక సమగ్ర పారిశుద్ధ్య వ్యర్థాలను నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం మా కూనవరం పంచాయతీలోని ప్రతి సోమవారం స్వచ్ఛ రథం ఇంటింటికి వచ్చి ప్లాస్టిక్ కాగితాలు స్క్రాప్ గృహంలోని వ్యర్థాలను తీసుకొని వారికి నిత్యవసర కిరాణా సరుకులు ఇవ్వడం జరుగుతుంది స్వర్ణాంధ్ర స్వచంద్ర స్వచ్ఛ రథం పరిశుభ్రత జీవన ప్రమాణ సూచికలు మెరుగుపరచడం కొరకు కోసం ముఖ్య ఉద్దేశంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోని భాగంగా డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం కూనవరం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ఉపాధ్యక్షులు చెలికాని ఉమా గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి పాల్గొనడం జరిగింది

# విద్యార్థుల భవిష్యత్తుకై జడల ఫౌండేషన్ చేయుత...

● విజ్ఞాన్ స్కూల్ విద్యార్థికి లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయం
● సాయం అందజేసిన డాక్టర్ జడల అమరేందర్ గౌడ్.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18.ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టాప్ ర్యాంకును భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ 581/600 సాధించారు. సాయి ఉన్నత చదువుల కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన జడల



యశిల్ గౌడ్ (జెవై జి)ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ ఇంటర్మీడియట్ చదువు కై పూర్తి బాధ్యత తీసుకున్నట్లు , ముందస్తుగా నగదు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారి తండ్రి సారా మల్లేశం గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సాయి భవిష్యత్తు చదువుల కై పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా వారి తండ్రి సార మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నా కుమారుడి చదువుకై ఆర్థిక సహాయం అందజేస్తున్న జడల యశిల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురి లో క్రీడా ప్రాంగణ స్థలం ఆక్రమణ

● చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు గ్రామ ప్రజల వినతి



మంథని నియోజకవర్గం, మే 18, ప్రజావాణి :మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు గంగాపురి గ్రామంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం ఆక్రమణ గురైందని గంగాపురి గ్రామ ప్రజలు సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాలను ఆనుకొని ఉన్న సర్వే నంబర్లు 971, 972, 973, 974లలో ఆక్రమణలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిపై అక్రమంగా గృహ నిర్మాణాలు చేపట్టగా, మరికొందరు వ్యవసాయం చేస్తూ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఈ ఆక్రమణల వల్ల క్రీడా ప్రాంగణ విస్తరణకు తీవ్ర ఆటంకం కలుగుతోందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. యువత క్రీడా అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రాంగణం పూర్తి స్థాయిలో అమలు కావాలంటే ముందుగా ఆక్రమణలను తొలగించడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో సంబంధిత సర్వే నంబర్లలో తక్షణమే రెవెన్యూ అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి, ఆక్రమణలను తొలగించి భూమి హద్దులను ఖరారు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే క్రీడా ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, గ్రామ యువతకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.సర్వే అనంతరం మిగిలిన ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని కూడా గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని గంగాపురి గ్రామ ప్రజలు ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

● మేడిపల్లిలో రైతులకు అవగాహన సదస్సు
● రసాయనాల వాడకం తగ్గించాలి వ్యవసాయ శాస్త్రవేత్త డి. వీరన్న

నల్లబెల్లి, మే 18 ప్రజావాణి :మండలంలోని మేడిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సుకు వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ డి. వీరన్న, నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి బి. రజిత ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త వీరన్న మాట్లాడుతూ. సాగులో యూరియా వినియోగాన్ని తగ్గించి,



నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అవసరం మేరకే రసాయన ఎరువులు, పురుగుమందులను వాడుతూ పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పంటల మార్పిడి విధానం,సమతుల్య ఎరువుల వినియోగం, ఆధునిక నీటి ఆదా పద్ధతులపై రైతులకు ఆయన సవివరంగా అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంట రకాలను ఎంపిక చేసుకుని అధిక ఆదాయం పొందాలన్నారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని,చీడపీడల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు.అనంతరం రైతులు అడిగిన పలు సాంకేతిక సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ. సమ్మయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి బి. మహేందర్, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ఇ. హర్షిత, ఎస్. రూప స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి చక్కగా చదివిస్తాం



**రాయికల్; మే 18(ప్రజావాణి):**కార్పొరేట్ స్థాయి విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు.సోమవారం రాయికల్ మండలం లోని ఆలూరు గ్రామంలో విద్య వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం,తదితర సౌకర్యాల ను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.అనంతరం కూలీలకు ఉపాధ్యాయులు ఎండ వేడిమిని నుండి ఉపశమనం పొందడానికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి,జడ్పీహెచ్ఎస్ ఆలూరు ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ సల్ల మహేష్, ఉపాధ్యాయులు ఆకు రమేష్,కురిమిళ్ళ మల్లేష్,వార్డు సభ్యులు వేల్పుల జీవరత్నం,నల్లాల శేఖర్,చిలుక సంజీవ్,ఫీల్డ్ అసిస్టెంట్ గాజెంగి నర్సయ్య,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు సజావుగా సాగుతోంది

- కాంగ్రెస్ మండల నాయకులు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మే 18 (ప్రజావాణి):**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు ప్రక్రియ అత్యంత సజావుగా సాగుతోందని ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, సోమవారం రోజున జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. అక్కడ జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు సజావుగా జరుగుతుంటే, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయ లబ్ది కోసం అనవసరంగా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని, ఐకెపి కేంద్రాలకు వచ్చిన వడ్లను త్వరితగతిన కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని. ప్రభుత్వ ఏర్పాట్లపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, ఎండపల్లి మండల మండల పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, ఫాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోల్ల తిరుపతి, స్థానిక సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, ఉపసర్పంచ్ అలగం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు మహేష్, ఆలయ కమిటి డైరెక్టర్ మెరుగు శ్రీను, పత్తిపాక శ్రీధర్, పోలోజ్ శ్రీనివాస్, మాచర్ల సంజీవ్, మాదాసు శ్రీను, సెంటర్ ఇంచార్జ్ ఆగండ్ల రవి, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల కొలతలు తగ్గించాలి



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని మండలంలోని పోతారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మే నెల కావడంతో నేల గట్టిగా ఉండడం వలన అధికారులు పెట్టిన కొలతల ప్రకారం కూలీలు పనిచేయలేకపోతున్నారని అన్నారు కొలతలు తగ్గించాలని డిమాండ్ చేశారు గ్రామం నుండి నాలుగు కిలోమీటర్ల దూరం నడిచివె ల్లి పని చేయాల్సి వస్తుందని ట్రావెలింగ్ చార్జీలు చెల్లించాలని లేకుంటే వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి కూలీలు పాల్గొన్నారు

# డిజాస్టర్ మేనేజ్ మెంట్ మాక్ డ్రిల్ లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు







**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 18 సోమవారం:** వరదలు ,ప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యా లు మరియు విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో తెలియజేసే రాష్ట్రస్థాయి డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ డ్రిల్ శిక్షణా కార్యక్రమంలో సోమవారం ఖమ్మం జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు (యువ ఆపద మిత్రలు)పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ హాస్పిటల్ ఖమ్మం నందు జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ యన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతంలో ఖమ్మం జిల్లా నుండి 87 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉస్మానియా యూనివర్సిటీలో ఆపదమిత్ర శిక్షణ పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆపదమిత్ర కోఆర్డినేటర్ మరియు జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ యన్. శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పిచ్చయ్య, డాక్టర్ స్వాతి, రాజేశ్వరరావు మరియు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఈనెల 20న మెడికల్ షాపుల బంద్...

- ఈ-ఫార్మసీల పై ఆగ్రహం.
- ప్రజారోగ్యానికి ముప్పు అంటూ కెమిస్టుల హెచ్చరిక.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18** దేశవ్యాప్తంగా మే 20న మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దేశంలోని కెమిస్టులు , డ్రగ్గిస్టులు సమ్మె బాట పట్టారు. పిలుపుతో పాటు తెలంగాణలో కూడా బంద్‌కు మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా వేలాది మెడికల్ షాపులు మూతపడే అవకాశముంది. కెమిస్టుల సంఘాల ప్రధాన ఆరోపణ ఏమిటంటే "ఈ-ఫార్మసీల" పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు జరుగు తున్నాయనేది. ముఖ్యంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే కొన్ని మందులు విక్రయించ బడుతున్నాయని , యాంటీ బయాటిక్స్ వంటి కీలక మందులు కూడా సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రజారోగ్యానికి ప్రమాద కరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ఇటీవలి కాలంలో కృత్రిమ మేధస్సు (ఏI) సహాయంతో నకిలీ ప్రిస్క్రిప్షన్లు తయారు చేసి ఆన్‌లైన్ లో మందులు తెప్పించు కోవడం పెరుగు తోందని కెమిస్టుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. సరైన వైద్యుడి పర్యవేక్షణ లేకుండా మందులు వినియోగించడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలుశ, ముఖ్యంగా యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ (మందులు పని చేయక పోవడం) వంటి సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు కూడా గతంలో హెచ్చరించారు. కెమిస్టుల సంఘాల ప్రకారంశ, కొవిడ్ సమయంలో తాత్కాలికంగా అమల్లోకి తెచ్చిన జి ఎస్ ఆర్ 220 (ఈ) నోటిఫికేషన్‌తో పాటు ఈ-ఫార్మసీల నిర్వహణకు సంబంధించిన జీఎస్ఆర్ 817 (ఈ) నిబంధనలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నోటిఫికేషన్ల కారణంగా నియంత్రణలు బలహీనపడి ఆన్‌లైన్ మందుల విక్రయాలు పెరిగాయని వారు అభిప్రాయ పడుతున్నారు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆన్‌లైన్ ఫార్మసీల ప్రభావం వేగంగా పెరుగుతోందని , సరైన పర్యవేక్షణ లేకుంటే నకిలీ మందులు , తప్పు మందుల వినియోగం , డాక్టర్ సలహా లేకుండా మందులు వాడే పరిస్థితులు అధిక మవుతాయని సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అయితే , మరోవైపు ఈ-ఫార్మసీ సంస్థలు మాత్రం ఆన్‌లైన్ సేవల వల్ల వృద్ధులు , దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు , దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మందులు సులభంగా అందు తున్నాయని వాదిస్తున్నాయి. సరైన నియంత్రణతో ఈ సేవలు ఉపయోగకరంగా మారవచ్చని కొందరు ఆరోగ్య రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. దీంతో ప్రస్తుతం "సౌకర్యం వర్సెస్ భద్రత" అనే అంశంపై దేశ వ్యాప్తంగా చర్చ కొన సాగుతోంది. మే 20న బంద్ కారణంగా సాధారణ ప్రజలు అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసు కోవాలని కెమిస్టుల సంఘాలు సూచిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ-ఫార్మసీలపై కఠిన నియంత్రణలు అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతా మని హెచ్చరించాయి. ఈ పరిణామం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మెడికల్ , ఆరోగ్య రంగాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ప్రజారోగ్య పరిరక్షణ పేరుతో ప్రారంభమైన ఈ పోరాటం రానున్న రోజుల్లో మరింత కీలక మలుపు తీయనున్నట్లు కనిపిస్తోంది.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 18 (ప్రజావాణి)** లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (18.05.2026) ఉదయం విశేషంగా అభిషేకం,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.ముందుగా ఘంటా మఠం లో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతి మఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాది కాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్దంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం,అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతత లోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి.శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబ డుతు న్నాయి.కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటా మఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది.ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి.ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# రంగాపురం ఊర చెరువులో ఉపాధి పనులు వేగవంతం

- కూలీల సంక్షేమంపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి మౌలిక వసతుల కల్పన



**నల్లబెల్లి మే 18 ప్రజావాణి :**మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ఊర చెరువు పునరుద్ధరణ పనులను సోమవారం స్థానిక సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామ ప్రజలు, కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న 100 రోజుల ఉపాధి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపు నిచ్చారు.గ్రామాభివృద్ధితో పాటు కూలీల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికం గా ఉన్న నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండ దెబ్బ తగలకుండా పని స్థలం వద్ద తాత్కాలిక నీడను, స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో ఉంచారు.కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడంతో పాటు, అత్యవసర వైద్యం కోసం మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచారు.కేవలం పనులు చేయించడమే కాకుండా, కూలీల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని సౌకర్యాలు కల్పించడం అభినందనీయం.స్థానిక గ్రామస్థులు పని ప్రదేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకుంటున్న శ్రద్ధ పట్ల ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రంగాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు ఇతర గ్రామాలకు ఆదర్శవంతంగా సాగుతున్నాయని స్థానికులు కొనియాడారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, ఆశా వర్కర్ శనిగరం లత, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, వార్డు సభ్యులు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, మే 18:**అశ్వారావుపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల సందర్భంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం మరియు దమ్మపేట మండలకేంద్రాలలో ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక యువత విద్యార్థులు పోలీస్ శాఖతో పాటుగా వివిధ శాఖల అధికారులు క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహంగా పరుగెత్తారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం నడక క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారిని అభినందించి యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్,ఆత్మకమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, మున్సిపల్ కమిషనర్,రెండు మండలాల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ,కక్కిరాల రమేష్,మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జూపల్లి కోదండ వెంకట రామారావు, దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్, రేమల్ల కేదార్నాథ్,ఎంపీడీవో రవీందర్ రెడ్డి, అశ్వారావుపేట ఎంపీవో రామ కోటి రెడ్డి, ఎస్ఐలు వై. రాజు, సాయి కిషోర్ రెడ్డి ,దమ్మపేట ఎంఈఓ, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఈత చెట్లు దగ్ధం





**రాయికల్; మే 18 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని ఇటిక్యాల శివారు ఈతవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.వనంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వేలాది ఈత చెట్లు కాలిబూడిదయ్యాయి.ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది నాలుగోసారి. ట్రాన్స్‌ఫార్మర్ శిథిలావస్థకు చేరిందని, దానిని మార్చాలని, మరమ్మతులు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని బాధిత గీతాకార్మికులు ఆవేదనతో వాపోయారు.మంటలు ఆర్పే ప్రయత్నంలో గీతాకార్మికుల పనిముట్లు కూడా పూర్తిగా దగ్ధమై వారు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని మనోవేదన కు గురవుతున్నారు.ఎండల తీవ్రతకు తోడు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తోడవడంతో గీతకార్మికుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని గీతకార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనంతరం గీతకార్మికుల సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్,మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ లు మాట్లాడుతూ....విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,నష్టపోయిన గీతకార్మికులకు కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున తక్షణ పరిహారం అందించాలని,ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 48 గంటల్లో తొలగించాలని,ఈతవనాల వద్ద వేసవి ఫైర్ సేఫ్టీ చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సిసి డ్రైయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత, బి.కృష్ణ, సత్యానాగేంద్ర ముగ్గురు కలిపి గుంద్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఉ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనిని తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితమే కేకే కమిటీ



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి :**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిర్వహించిన ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ ఏర్పాటు చేసిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను రాజకీయ పార్టీలు విస్మరించిన సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యం కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు ఝార్ఖండ్ ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 33 జిల్లాల్లో సమావేశాలు ధర్నాలు ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులతో చర్చించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ వంటి హామీలను మేనిఫెస్టోలో చేర్పేందుకు కృషి చేశామని అన్నారు కమిటీ ఏర్పాటు విషయంలో పున్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు నిజమైన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు కేకే కమిటీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీధర్ బాబుకు పున్నం ప్రభాకర్కు ధన్యవాదాలు తెల పారు

# సొంత భూమి కబ్జా యత్నంపై కలెక్టర్‌కు బాధితురాలి ప్రజావాణిలో ఫిర్యాదు

- గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూకలెక్టర్‌కువినతిపత్రం







Officer Copy
GOVERNMENT OF TELANGANA
Karimnagar District Prajavani Acknowledgment
Citizen Copy
GOVERNMENT OF TELANGANA


తేది.18-05-2026

**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారుఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రంసమర్పించారుఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025కు సంబంధించిన తన సొంత భూమిలో ఆత్మకూరు రాజయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమంగా ప్రవేశించి గోడ నిర్మాణం చేపట్టార ని ఆరోపించారు గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఈ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారుఈ వివాదంపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐఏ నెం.7605/2026, ఓఎస్ నెం.950/2026 కేసుల్లో తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందనిపేర్కొన్నారు అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ప్రత్యర్థులు గోడ నిర్మాణాన్ని కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుస్థానిక పోలీసులకు కోర్టు ఉత్తర్వులు సమర్పించినప్పటికీ సరైన రక్షణ కల్పించడం లేదని తప్పుడు కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు తమకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు

# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి ఘనంగా సన్మానం

- ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట మే 18( ప్రజావాణి) :** కరీంనగర్ ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై కరీంనగర్ కు మొదటి సారి వచ్చిన సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నకి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్న ఇంకా మరెన్నో పదవులు అధిరోహించాలని మున్నూరు కాపు కుల ఐక్యత కోసం వారి అభివృద్ధి కొరకు పాటుపడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సెక్రెటరీ మేకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్; మే 18(ప్రజావాణి)** :మేడిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో 2006-2008 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అత్యంత భావోద్వేగపూర్వకంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మరణించిన గురువులు సహా విద్యార్థుల స్మరణార్థం మౌనం పాటించి నివాళులర్పించారు.20 సంవత్సరాల తర్వాత ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ ఆనందభాష్పాలు రాల్చారు. ప్రస్తుత విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పూర్వ విద్యార్థులు పాఠశాలకు విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్య,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడేలా జీ,నీట్ పోటీ పరీక్షల పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు.అలాగే విద్యార్థుల మానసిక వికాసం,ఏకాగ్రత కోసం క్యారమ్ బోర్డును కూడా విరాళంగా ఇచ్చారు. పూర్వ విద్యార్థులు తమ విజయాల వెనుక గురువుల కృషిని స్మరించుకుంటూ భావోద్వేగ ప్రసంగాలు చేశారు.గురువులు సైతం విద్యార్థుల ఎదుగుదలను చూసి గర్వపడుతూ ఆశీస్సులు అందించారు.అనంతరం గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో కలియతిరుగుతూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు,స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.చివరగా అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందంగా గడిపారు.

# స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలంటూ మోనిన్ ఇండియా గేటు వద్ద భారీ ధర్నా

- "ఏడాది నుంచి హామీలే... ఉద్యోగాలు మాత్రం శూన్యం" అంటూ గ్రామస్తుల ఆగ్రహం.





**కొండాపూర్ మే 18(ప్రజావాణి):**మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన యువత, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సోమవారం మోనిన్ ఇండియా పరిశ్రమ ప్రధాన గేటు వద్ద భారీ ధర్నా నిర్వహించారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు పరిశ్రమ ఎదుట నిరసన తెలిపారు.గ్రామంలోని చదువుకున్న యువతను పక్కనపెట్టి ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. గత ఏడాది నుంచి ఉద్యోగాలు, కాంట్రాక్టులు ఇస్తామని పరిశ్రమ యాజ మాన్యం హామీలు ఇస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ధర్నా విషయం తెలుసుకున్న పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ అనిల్ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ సుమన్, ఎస్ఐ సోమేశ్వరిలు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు, పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడిన పోలీసులు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు."ఆర్డీఓ సమక్షంలో ఇచ్చిన హామీ అమలు కాలేదు" గ్రామస్తులు మాట్లాడుతూ ఐదు నెలల క్రితం ఆర్డీఓ, తహసిల్దార్ సమక్షంలో జరిగిన సమావేశంలో గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పరిశ్రమ ప్రతినిధులు హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఒక్కరికీ కూడా ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు.గ్రామంలో అర్హత కలిగిన యువత అధిక సంఖ్యలో ఉన్నారని, వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కంపెనీలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసిన వారి అర్హతలు, ఎంపిక ప్రక్రియ వివరాలను గ్రామస్తులకు వెల్లడించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు."మన గ్రామంలోని అర్హులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ యువత నినాదాలు చేశారు.సర్పంచ్ అనంత్ రెడ్డి హెచ్చరిక గ్రామ సర్పంచ్ అనంత్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటుకు తాను పూర్తి సహకారం అందించానని తెలిపారు. కంపెనీ రహదారి కోసం తన సొంత భూమిలోని 16 గుంటలను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే పరిశ్రమ వెనుక భాగంలో ఉన్న ఇరిగేషన్ వాగులు,కాలువలను పూర్తిగా మూసి వేశారని ఆరోపించారు. స్థానికులకు ఉద్యోగాలు, కాంట్రాక్టులు ఇవ్వకపోతే గ్రామస్థులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో గుంతపల్లి గ్రామ యువత, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి చౌరస్తా లోచలివేంద్రం ప్రారంభం

- ప్రారంభించిన కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్
- చలివేంద్ర ఏర్పాటు దాత మహమ్మద్ రియాజ్
- పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్






**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి చౌరస్తానందు మడిపల్లి వాస్తవ్యుడు మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగ ఇట్టి చలివేంద్రాన్ని ఆదివారం నాడు ఐదో వార్డ్ కౌన్సిలర్ యట్ల సునీత అశోక్ ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ సామాజిక దృక్పథం తోటి ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచి సంకల్పంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు రియాజ్ ను అభినందించడం జరిగింది, కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం పట్టణ ప్రాంతానికి వచ్చినటువంటి ప్రజల యొక్క దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అలాగే ప్రజలకు ఎంతో కొంత డబ్బు కూడా ఆధా చేసుకునే అవకాశం ఉంటుంది ఎందుకంటే లీటర్ వాటర్ బాటిల్ ?20 పెట్టి కొంటున్న పరిస్థితిలో చల్లని మినరల్ వాటర్ అందించడం అనేది మంచి ఆలోచన సామాజిక దృక్పథంతో ఏర్పాటుచేసిన రియాజ్ ను ఈ సందర్భంగా అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రంజాన్, పసర కొండ శ్రీనివాస్, ఫయాజ్, ఫరూక్, కుద్దుష్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల ఆధార్ కార్డు ధృవీకరణ కార్యక్రమం

- కొత్తపల్లి 18వ వార్డులో పింఛన్ లబ్ధిదారులకు ఆధార్ వెరిఫికేషన్ శిబిరం
- వార్డు కౌన్సిలర్ కుతాటి తిరుపతి, వార్డు ఆఫీసర్ రామారావు





**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 18వ వార్డులో ప్రభుత్వం ఆదేశాల మేరకు పాతగా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల ఆధార్ కార్డు ధృవీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు కొత్తపల్లి హనుమాన్ దేవాలయం పక్కన ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.పింఛన్లు సక్రమంగా అందేందుకు అర్హులైన వారికే కొనసాగింపుగా అందించేందుకు ఈ వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుతాటి తిరుపతి, వార్డు ఆఫీసర్ రామారావు మున్సిపాలిటీ సిబ్బంది శ్రీకాంత్ వార్డు సభ్యులు పాల్గొని లబ్ధిదారులకు సహకరించారు. అధికారులు మాట్లాడుతూ, ప్రతి లబ్ధిదారుడు తన ఆధార్ వివరాలను సరిచూసుకొని సమర్పించాలని సూచించారు. ఈ శిబిరం ద్వారా పారదర్శకత పెరగడంతో పాటు పింఛన్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# కిశోర బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు



**రాయికల్:మే 18(ప్రజావాణి):**ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిశోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎంఓ డాక్టర్ కస్తూరి రేవతి మాట్లాడుతూ కిశోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ సబీర్ మహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి,మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు,కిశోర బాలికలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.ద

# ఆన్‌లైన్ మందుల విక్రయాలు నియంత్రించాలి



**రాయికల్: మే 18 (ప్రజావాణి):**ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన మెడికల్ బంద్‌ను విజయవంతం చేయాలని రాయికల్ మెడికల్ అసోసియేషన్ పిలుపు నిచ్చారు.ఈ మేరకు సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగార్జున మరియు ఎస్సై సుధీర్ రావు లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ “ఆన్‌లైన్ ఫార్మసీలు, కార్పొరేట్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా అధిక డిస్కౌంట్లతో మందులు విక్రయిస్తుండటం వల్ల స్థానిక మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని,రోగుల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇస్తున్నారని దీనిని వెంటనే ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.బంద్ నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా అత్యవసర మందులను ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని ఆయన కోరారు.బంద్ కు జిల్లాలోని ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్,సభ్యులు గడ్డల శ్రీనివాస్,రంజిత్,నాగమల్ల శ్రీకర్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి విపత్తులపై బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అవగాహన సదస్సు..

- సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ గారు,
- బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి గారు,.



**బూర్గంపహాడ్/మన ప్రజావాణి ప్రతినిధి/సోమవారం, మే.18,**బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో NDRF మరియు SDRF బృందాల ఆధ్వర్యంలో వరదలు మరియు ప్రకృతి విపత్తుల పై ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అంకిత్ గారు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ గారు,బూర్గంపాడు ఎంపీడీవో జములా రెడ్డి గారు, ఏ ఈ చారి గారు, బూర్గంపాడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు గారు, మొరంపల్లి బంజారా సర్పంచ్ బోర్ర సుభద్ర గారు, పోలవరం సర్పంచ్ బొల్లి నిరోషా గారు,కోయగూడెం సర్పంచ్ కుంజ కొండమ్మ గారు, పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ గారు,మరియు ఇూాా గారు పాల్గొన్నారు

# మే 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- పర్యాటక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోనీ తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యాటక వారోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 20న ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు, మే 21న జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై యూట్యూబ్ వీడియో ప్రెజెంటేషన్ చేసిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సర్టిఫికెట్ ప్రధానం చేయబడు తుందని, మే 22న నేలకొండపల్లి బుద్ధ స్థూపం వద్ద స్వచ్ఛత/పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, టూరిజం ఉద్యోగి చంద్రశేఖర్ ఆజాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని మైలారం గ్రామంలో సేంద్రియ ధృవీకరణ ఆర్గానిక్ తో పాటు శాస్త్రీయ సేంద్రియ వ్యవసాయ నిర్వహణ పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. బి. విద్యాధర్, ప్రొఫెసర్ మరియు డా. సిద్ధార్థ నాయక్, టీచింగ్ అసోసియేట్‌లు సేంద్రియ వ్యవసాయం వల్ల నేల భౌతిక, రసాయన, జీవ లక్షణాలు మెరుగుపడతాయని వివరించారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల అధిక వినియోగం వల్ల నేలలో సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతిని, దీర్ఘకాలంలో దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, గ్రీన్ మ్యాన్యూరింగ్ పంట అవశేషాల పునర్వినియోగం బయోఫెర్టిలైజర్స్ బయోపెస్టిసైడ్స్ వినియోగం ద్వారా నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి, నీటి నిల్వ సామర్థ్యం మరియు పోషక లభ్యత మెరుగుపడుతుందని వివరించారు.

# కొండాపూర్ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఎస్పీ ఆకస్మికంగా పరిశీలన

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు.





**కొండాపూర్ మే 18 (ప్రజావాణి):**మండలంలోని కొండాపూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, ధాన్యం నిల్వ విధానం తదితర అంశాలను వారు పరిశీలించారు.రైతులు కేంద్రానికి తీసుకువస్తున్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తాగునీరు, నీడ, తార్పాలిన్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ధాన్యం తేమ శాతం పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయాలని, రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ప్రశాంత వాతావరణంలో ధాన్యం విక్రయించుకునేలా సహకరిస్తామని పేర్కొన్నారు.పరిశీలన సమయంలో కొండాపూర్ తహసీల్దార్ అశోక్, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు గణేశ్, ఎ ఈ ఓ ప్రేమ్ రాజ్, సిఈఓ సిరాజ్, పిఏసీఎస్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాటలు తప్ప చేతలు లేవు...?

- తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు.
- దాసరి పాండు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18**రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దాసరిపాండు అన్నారు. సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక స్థానిక శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలోని పిఏకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడతు అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మీ సమస్యలు పట్టించుకోవడం లేదని పరిష్కారం చేయలేదని మన రాష్ట్ర ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని నెలవారీగా ఫిక్స్ వేతనం నిర్ణయిస్తామని వేతనం ప్రతి నెల వేతనం చెల్లిస్తామని కార్మిక చట్టాల అమలు చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని అధికారుల వేధింపులు ఆపుతామని నాణ్యమైన డ్రెస్ ఇస్తామని అదనపు పనులు చెప్పమని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని భారం పెరిగిందని , అధికారుల వేధింపులు పెరిగినాయని సమ్మె సందర్భంగా వచ్చి మాట్లాడిన ఎమ్మెల్యేలు మంత్రులు కనబడతలేరని సమస్యలు పట్టించుకోవడం లేదని కేవలం మాటలను తప్ప చేత చేయడానికి చేతన గాని ఈ రాష్ట్ర ప్రభుత్వమని చిత్తశుద్ధి ఉంటే ఉంటే ఇప్పటి కైనా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత,నాయకురాలు పుష్ప,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, టిఎస్టిడి, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది.రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏఎంవిఐ, టీజీ ఎన్పిడిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు, ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ సాధారణ సమావేశంలో 44 అంశాలకు ఆమోదం

- మున్సిపల్ చైర్మెన్ నుగిళ్ల మల్లయ్య





**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 18**జెండా చౌరస్తా--పెద్ద మజీద్ రోడ్డు విస్తరణకు ఏకగ్రీవ తీర్మానం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 44 అంశాలను చర్చించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశంలో ప్రధానంగా జెండా చౌరస్తా నుండి పెద్ద మజీద్ రోడ్డు వరకు రహదారి విస్తరణ అంశంపై చర్చ జరిగింది. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, అభివృద్ధి, ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, పట్టణ ప్రజల కోరిక మేరకు ఈ రహదారిని విస్తరించాలని నిర్ణయించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ, హైదరాబాద్ ఆమోదించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారిని 60 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్, నాయ్యర్ అలీ, కౌన్సిల్ సభ్యులు, ఎంఏఈ సతీష్, ఆర్ఐ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్లు జనర్ధన్, రమాకాంత్, సురేందర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

- శ్రీమాతా డెవలపర్స్ చైర్మన్ జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం







**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 28:**పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్‌లో సోమవారం శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సందర్శించిన చైర్మన్ కాసర్ల రాజు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, అలాగే క్యాన్సర్, థలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తదానం ఎంతో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల గుండె జబ్బుల ముప్పు తగ్గడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి మెరుగుపడుతుందని, 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం వల్ల అనారోగ్యం వస్తుందనే అపోహలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడినట్టేనని, అందుకే యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చైర్మన్ కాసర్ల రాజు జన్మదినోత్సవాన్ని శ్రీమాతా డెవలపర్స్ కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రక్తదానం చేసిన దాతలకు చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో మొత్తం 204 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ రంగ బ్లడ్ బ్యాంకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నాయకులు పుల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, జగన్, జెట్టి శ్రీనివాస్, కంపెనీ సీఎంఓ, డైరెక్టర్లు కోట మల్లేష్, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, డాక్టర్ శ్రీనివాస్, పరుశరామ్ గౌడ్, బండ రాజన్న, కొమిరిశెట్టి శ్రీనివాస్, గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, సంతోష్, రమేష్, శ్రీధర్, సంపత్, విజయ్, శ్రీను, మేఘన, శ్రీజ తదితరులతో పాటు అనయ ఫౌండేషన్ ప్రతినిధి ఆకుల నవీన్, టీఎక్స్ హాస్పిటల్ పెద్దపల్లి, గోదావరిఖని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు పూర్తి



**రాయికల్; మే 18 (ప్రజావాణి):** రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో బింగి చిరంజీవి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 48 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 43 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అలాగే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 40 మంది దరఖాస్తు చేసుకోగా 37 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొంది సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ రుణాలను మంజూరు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారులకు త్వరలోనే రుణాలు అందజేస్తాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, కార్పొరేషన్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభం





**షాబాద్, మే18( ప్రజావాణి):**పోతుగల్ గ్రామంలో సోమవారం నూతన అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ గౌరవ సర్పంచ్ పామెన నర్సిములు, ఉప సర్పంచ్ నేరెట్ల సావిత్రి, గ్రామ కార్యదర్శి అశోక్, ఆర్ డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శివ పాల్గొని హనుమాన్ ఆలయం వద్ద నూతన అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజుగౌడ్, కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేతవత్ రవీందర్ నాయక్, గోపాల్ రెడ్డి , నేరెట్ల నరేందర్, జమాల్పూర్ సురేష్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు కుమ్మరి చంద్రశేఖర్, పల్గుట వనజ రాజు, ముడవత్ గోపాల్ ,నాగరకుంట రవి, నజిమ ముస్తాప్ప, యువకులు ఒగ్గు నరేష్, షాబాద్ మల్లేష్, ఒగ్గు సుభాష్ గ్రామంలోని ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల వినతులను పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 51 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18:**వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 51 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 32 , హౌసింగ్ 5 , జిల్లా సంక్షేమ శాఖ 3 , మున్సిపాలిటీ 2 , సర్వే ల్యాండ్ 2, గ్రామీణ అభివృద్ధి 2 , పంచాయతీ , ఎక్సైజ్ , ఇరిగేషన్ , చేనేత జౌళి, జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జడ్పీ సీఈవో శోభారాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల కానుకలతో నిండిన బోయకొండ గంగమ్మ హుండీ

- అమ్మవారికి రూ.1.01 కోట్ల నగదు సమర్పణ
- 54 రోజుల ఆదాయాన్ని లెక్కించిన దేవస్థాన అధికారులు





**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 18:**ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన ఈ ఆలయానికి రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవస్థానంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో భారీ ఆదాయం నమోదైంది. దేవస్థాన ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపిన వివరాల ప్రకారం, గత 54 రోజుల కాలానికి గాను ప్రధాన హుండీ ద్వారా నగదు రూపంలో రూ.1,01,85,400 ఆదాయం లభించింది. అదేవిధంగా భక్తులు కానుకలుగా సమర్పించిన బంగారం 29.400 గ్రాములు, వెండి 466 గ్రాములు లభించాయని తెలిపారు. విదేశీ కరెన్సీ కూడా హుండీల్లో దర్శనమివ్వడం విశేషమన్నారు. అలాగే దేవస్థానంలోని అన్నదాన హుండీ ద్వారా రూ.16,381 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన హుండీ ద్వారా రూ.60,452 ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, అమ్మవారి మహిమ కారణంగానే ప్రతి ఏడాది హుండీ ఆదాయం పెరుగుతోందని ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థాన అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

- ఐడీఓసీతో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహణ
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణికి 208 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి :**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 208 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కట్టుకున్న ఇల్లును ఇప్పించగలరు



నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన అల్లెపు మల్లయ్య కష్టపడి కట్టుకున్న ఇల్లును పెద్ద కోడలు అక్రమంగా పేరు మీదకు మార్చుకొని ఆ ఇంటి ఖాళీ స్థలాన్ని ఇతరులకు అమ్మకానికి పెట్టింది. వృద్ధుడైన నాకు ఉండడానికి నివాసం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. అక్రమంగా ఇల్లు ను మార్చుకొని స్థలాన్ని అమ్మకాన్నిపెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకొని నా ఇల్లు నాకు ఇప్పించగలరని ప్రజవాణి లో విజ్ఞప్తి చేశారు.

**బాధితుడు అల్లెపు మల్లయ్య, నిమ్మ పెళ్లి గ్రామం**

## 11 కెవి విద్యుత్ లైన్ తో మా ప్రాణాలకు ఉప్పు



11 కేజీ విద్యుత్ లైన్ ఇండ్లపై నుంచి ఉండడంతో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా ఇండ్లపై పడ్డది. అట్టి సమయంలో ఇండ్ల నుంచి ఎవరు బయటకు రాకపోవడంతో ప్రాణాలను కాపాడుకోగలిగాం. ఇండ్లపై విద్యుత్ లైన్ ఉండడం వల్ల ఎప్పటికైనా ప్రాణాలకు ముప్పుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే విద్యుత్తు లైను ఇతర స్థలం నుంచి వేసి ప్రాణాలను కాపాడాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు.

**గూడెం బాలయ్య తుర్కపల్లి, ముస్తాబాద్.**

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మెన్ గా బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి ఏకగ్రీవంగా ఎన్నిక

- డైరెక్టర్లలో హుజురాబాద్ కి అవకాశం ఇవ్వండి
- మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కరీంనగర్ ఆత్మీయ అభినందన సభలో హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):**కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇస్తూ,రాష్ట్రంలో ఒకేసారి 11 కార్పొరేషన్ చైర్మెన్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని ఇందిరా(డీసీసీ) భవన్ లో ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మెన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి అభినందన సభకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామ్ చక్రవర్తికి మా కుటుంబానికి చాలా దగ్గరి వ్యక్తి ఆయనకు ఈ పదవి రావడం సంతోషమని,మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,డైరెక్టర్ల జాబితాలో హుజూరాబాద్ ప్రాంతానికి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,సుడ చైర్మెన్ నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మల్లేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణఆరేపల్లి మోహన్అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిమున్సిపల్ చైర్మెన్ లుమార్కెట్ కమిటీ చైర్మెన్ లుకార్పొరేటర్లుసర్పంచ్ లుఉప సర్పంచ్ లుకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మే18:**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో 18.05.2026 సోమవారం ఉదయం 11 గంటలకు శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వికారాబాద్ బస్ స్టేషన్ లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గాను బస్ డిపో మేనేజర్ నమ్రత చలివేంద్రం ప్రారంభించడం జరిగింది,వారు మాట్లాడుతూ సత్యసాయి సేవాసంస్థలు ప్రజలకు అవసరమయ్యే ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయ మన్నారు. సమితి కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వేసవికాలం ముగిసేంతవరకు ప్రయాణికులకు ప్రతిరోజు చల్లని మినరల్ వాటర్ అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది స్టేషన్ కంట్రోలర్ అజీజ్ మియా,గోపాల్,కార్గో ఏజెంట్ సంగమేశ్వర్ మరియు శ్రీ సత్యసాయి సేవాసంస్థల జిల్లా డివైసి బసవేశ్వర్,వేణుగోపాల్,రాజశేఖర్,వసంత్, చంద్రారెడ్డి,మల్లేశం,కుమార్ సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# గున్నాల హరీష్ మృతిపై ఆగ్రహం..

- ఎస్సై నరేష్ సస్పెన్షన్‌కు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి :
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి






**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 18:**పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కరీంనగర్ రూరల్ ఎస్సై నరేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడు గున్నాల హరీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.గున్నాల హరీష్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిర్వహించిన రోడ్డుపై ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గున్నాల హరీష్ ఇసుక ట్రాక్టర్‌తో వెళ్తుండగా కరీంనగర్ రూరల్ ఎస్సై నరేష్ ట్రాక్టర్‌ను ఆపేందుకు వెంటపడ్డారని తెలిపారు.ఎస్సైను చూసి భయంతో హరీష్ ట్రాక్టర్‌ను వేగంగా నడపగా, ట్రాక్టర్ ఆగకపోవడంతో ఎస్సై చేతిలో ఉన్న లాఠీని విసిరినట్లు, అది హరీష్ తల వెనుక భాగంలో తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆరోపించారు.పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తగదని, ప్రజల ప్రాణాలతో ఆటలాడే విధంగా ప్రవర్తించకూడదని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతుడు గున్నాల హరీష్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి కరీంనగర్ రూరల్ ఎస్సై నరేష్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, సర్పంచ్ భూమేష్, బీఆర్ఎస్ నాయకులు అంజయ్య గౌడ్, శ్రీనివాస్, గ్రామస్తులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక

- అధ్యక్షులుగా వోజ్జ రాజుప్రధాన కార్యదర్శిగా గండికోటసమ్మయ్య



**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):**గత 40 సంవత్సరాలుగా జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని జమ్మికుంట ప్రాంతానికి కాకుండా కరీంనగర్ జిల్లా నాటి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణ రాష్ట్రానికి అథ్లెటిక్స్ లో పథకాలు సాధించిన ఘనత జమ్మికుంటక్రీడాకారులదని కొనియాడారుసోమవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అధ్యక్షులుగా రామ్ రాజబాబు మార్కండేయ దొడ్డకుమారస్వామి సలహా దారులుగా రమేష్ ఆర్ పి ఎఫ్.సంపత్ హెడ్ కానిస్టేబుల్ మారపల్లి మొగులయ్య రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్అధ్యక్షులుగా వోజ్జ.రాజు అంతర్జాతీయ క్రీడాకారులుఅధ్యక్షులుగా రామ్ శ్రీనివాస్ ఎగిత అశోక్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభువంతడుపుల రఘుప్రధాన కార్యదర్శిగా గండికోట సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా బుర్ర కుమార్ కొలుగూరి సురేష్ కోశాధికారిగా తిరుపతి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మాచర్ల రాజు, సమ్మయ్య బ్యాంక్ గ్రౌండ్ కోచ్ లు కొలుగూరి నరేష్ కొయ్యడ సాయికృష్ణ ఎంపిక చేసుకోవడం జరిగిందినూతనంగా ఎంపికైనజమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు వోజ్జ రాజు ను క్రీడాకారులు ఇవాళ జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీలో నిలిచి ఘన విజయం సాధించిన ఎగిత అశోక్, కొలుగూరి సురేష్, మాచర్ల రాజు, గ్రౌండ్ కోచ్ లు కొలుగూరి నరేష్, కొయ్యడ సాయి కృష్ణ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రమాదవశాత్తు మొక్కజొన్నలు దహనం: రూ.2 లక్షల నష్టం



**చెన్నారావుపేట మే 18 ప్రజావాణి :**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన రైతు చింతకింది అజేందర్ రెండు ఎకరాల్లో పండించిన మొక్కజొన్నలను బస్తాలో నింపి మంగళవారం వరంగల్ మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి సమీపంలోని మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టగా, గాలికి ఆ మంటలు అజేందర్ మొక్కజొన్న బస్తాలకు వ్యాపించాయి. చుట్టుపక్కల రైతులు గమనించి మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే రూ. 2 లక్షల విలువైన పంట పూర్తిగా బూడిదైంది. చేతికొచ్చిన పంట కళ్లముందే కాలిపోవడంతో అజేందర్ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ప్రభుత్వం, అధికారులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని సదరు రైతు ఆవేదనతో వేడుకుంటున్నారు.

# అఖిలభారత హిందూ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక శ్రీశైలం దేవస్థానం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 18 (ప్రజావాణి)**విజయవాడ అఖిల భారత హిందూ ఫెడరేషన్ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ హనుమాన్ పేట కార్యాలయం నందు రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ ఎం. నాగేంద్ర రెడ్డి రాష్ట్ర కమిటీ పరిశీలికుడు మరియు డి.శంకర్ సమక్షంలోశ్రీశైలం దేవస్థానం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా ఆరేపాటి కాశయ్య వైస్ ప్రెసిడెంట్ డి. సుధాకర్ సెక్రెటరీగా మైలపల్లి నాగరాజు కోశాధికారి డి. లక్ష్మీనారాయణ జాయింట్ సెక్రటరీ ఎం రవికుమార్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ జి.శంకర్ పి. వెంకటేశ్వర్లు జి. వెంకటేశ్వర్లు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి డి. శివ ఎం. మల్లికార్జున రావు మరియు మహిళా విభాగం నూతన కమిటీ ఏర్పాటు కాబోతుంది దీనిలోని భాగంలో హిందూ కార్మిక సమైక్య కేవలం కార్మికుల ఉద్యోగ భద్రత కార్మిక చట్టాలు అమలు కోసం ఎండోమెంట్ యాక్ట్ అనుసరించి హిందువులకు న్యాయం జరిగే విధంగా దేవస్థానం నందు హిందువులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేకుండా హిందువులకు న్యాయం జరిగే విధంగా ముందు కు సాగుతామని తెలియజేస్తున్నాం

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలంటూ వినూత్న నిరసన...

- 27 కిలోమీటర్ల మేర ఐలయ్య సైకిల్ యాత్ర.
- రైతులకు ఇబ్బందులు కలిగించిన అధికారులపై కఠిన చర్యలు.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిది మే 18:**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ , డీజిల్ ధరలను తగ్గించాలంటూ ప్రభుత్వ విప్ వినూత్న నిరసణ కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజల పై పెరుగుతున్న ఇంధన భారం , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు సోమవారం ఉదయం 6 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాదాల వద్ద నుంచి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య కొలనుపాక సోమేశ్వర ఆలయం వరకు సుమారు 27 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించారు.ఈ సైకిల్ యాత్రలో భాగంగా యాదగిరిపల్లి , వంగపల్లి , రామాజీపేట , పెద్ద కందుకూరు , చిన్న కందు కూరు , బాహుపేట తదితర గ్రామాల మీదుగా ప్రయాణిస్తూ ఆలేరు మార్కెట్ యార్డు , కొలనుపాక సహా మొత్తం తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక శాసనసభ్యులు స్వయంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులు , రవాణా సమస్యలు , హమా లీల కొరత , లారీల అందు బాటు వంటి అంశాలపై విప్ ఆరా తీశారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో జాప్యం ఉన్నట్లు గుర్తించిన విప్ వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే తొమ్మిది కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చి ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ , డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల వల్ల రైతులు , కార్మికులు , మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనికి నిరసనగా వచ్చే నెల రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ పర్యటనల్లో అధికార వాహనం , ఎస్కార్ట్ వాహనాలను వినియోగించ కుండా కేవలం ఎలక్ట్రిక్ స్కూటీల ద్వారానే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసు కుంటానని విప్ ఐలయ్య వెల్లడించారు. ఈ సైకిల్ యాత్రలో స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లపాలనలో.పెట్రోల్, గ్యాస్ డీజిల్, తో పాటు నిత్యావసర సరుకులు ధరలు పెంచి ప్రజలకు అర్థిక బాధల్లో కి పాలకులు నెట్టారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు దిగింది

- ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ధరలు పెంచిన కూటమి సర్కారు కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు..
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన కార్యక్రమం కాశీబుగ్గలో జరిగింది.
- కాశీబుగ్గ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేశారు
- మాజీ మంత్రి డాక్టర్ ఎస్ అప్పలరాజు ఆధ్వర్యములో. నిరసన కార్యక్రమం చేశారు.
- అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేలల్లో ధరలు భారీగా పెంచారాని ,అలాగే ఎన్నడు లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెంచి ప్రజలపై అర్థిక భారము మోపారనీ. మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు అన్నారు. ఈ మేరకు వ్యాఖ్యలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆదేశాలు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు నిరసన నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ.పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పలాసలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.కాశీబుగ్గలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతున్నాయని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ, పెరిగిన ఇంధన ధరలతో సామాన్యులు, రైతులు, కార్మికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలపై అదనపు భారం మోపే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు.అలాగే, ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, కూటమిని గెలిపిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని ప్రచార సభల్లో ప్రకటించారని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను విస్మరించి, ప్రజలపై వివిధ రకాల పన్నుల భారం మోపుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు.ప్రస్తుతం దేశంలోనే అత్యధిక పెట్రోల్, డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని డాక్టర్ సీదిరి అప్పలరాజు గారు ఆరోపించారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై తీవ్రంగా పడుతోందని పేర్కొన్నారు.నిరసన కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి, పెట్రోల్ మరియు డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి!

- యుద్ధం భారం ప్రజలపైన మోపొద్దు..
- వామ పక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేసారు..




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని మందస.మండలం తహశీల్దార్ కార్యాలయం లో వామ పక్షాలు పార్టీ లఆద్వర్యం లో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఐ యంయల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దిల రామారావు, జనశక్తి నాయకులు కోనేరు రమేష్ , గిరిజన సంఘం నాయకులు నరిశింహులు ఐప్వా నాయకులు కోనారి ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఈ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరులో భాగంగా దేశం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది.నిన్నటి వరకు మన దేశంలో పుష్కలంగా క్రూడ్ ఆయిల్ నిత్యవసర వస్తువులు 40 సంవత్సరాల వరకు మనకు సరిపడిన వస్తువులు, పుష్కలంగా ఉన్నాయి. వస్తువులన్ని ముందు జాగ్రత్తగా ఉంచామని చెప్పి, యుద్ధంతో మనకు సంబంధం లేదు. అని చెప్పిన భారత ప్రదాని నరేంద్ర మోడీగారు 5 రాష్ట్రాల ఎలక్షన్ల వరకు నోరు మెదపని నాయకులు, జరిగిన ఐదు రాష్ట్రాల ఎలక్షన్ల తరువాత జాగ్రత్త లు పడండని నీతులు బోదిస్తున్నారు. నరేంద్ర మోడీ ఎలక్షన్లు పూర్తయిన వెంటనే రేట్లు పెంచారు గ్యాస్, పెట్రోల్, డీజిల్, డీజిల్ రేట్లు మూడున్నర రూపాయలు చొప్పున పెంచారు. దాన్ని అనుసంధానంగా నిత్యవసర వస్తువులు అన్ని రేట్లు పెరిగినాయి. సామాన్యు ల పైన, బలహీన బడుగు వర్గాల ప్రజలపైన అర్థిక భారాలు పడి ఇబ్బందుల్లో ఉన్నారు.. ఇప్పుడు అక్కడ నరేంద్ర మోడీ, ఇక్కడ చంద్రబాబు గారు నీతులు బోదిస్తూ ఉన్నారు.కాబట్టి ఈ దేశంలో బంగారం కొనొద్దు., వాహనాలు వాడకం తగ్గించండి, మేము సైతం ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి మేము కాన్వాయలు తగ్గించుకున్నాం. . మీరు కూడా నడిచివెల్లండి. ఆయిల్ వాడాకాలు తగ్గించండని, కొత్త నినాదాలు చేపడుతున్నారు.యుద్ధము సమయంలో నోరు మెదపకుండా ఎవరికి చెడ్డ కాకుండా వ్యవహరించిన తీరుపై నాయకులు హెచ్చరించారు..భవిష్యత్ లో మీరు బోజనం ఒక్క పూటే తినండని చెప్పినా, ఆశ్చర్యపోవనక్కర్లేదు. అటువంటి గత్యంతరం లేని పరిస్థితులలో ఈ దేశంలో మనం జీవిస్తున్నాం. మనం జీవించే హక్కుకై పోరాడాలి. పెంచిన పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర వస్తువులు ధరలును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు.తదనాంతరం సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ దర్న లో ప్రజలు ప్రజామిక వాదులు, మరియు తదితరులు పాల్గొన్నారు...

# మొక్కజొన్న రైతులకు తప్పని తిప్పలు రహదారిపై రాస్తారోకో



**ప్రజావాణి శాయంపేట :**మండలంలో మొక్కజొన్న కాంట్రాక్ట్ (కాంట్రా) వేసుకున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కోసం లారీలు సమయానికి రావడం లేదని ఆరోపిస్తూ రైతులు మాందారిపేట స్టేజీ వద్ద ధర్నాకు దిగారు.పెద్ద సంఖ్యలో చేరుకున్న రైతులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తూ, ఇప్పటికే కోత కోసిన మొక్కజొన్నను పొలాల్లో మరియు కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచడంతో నష్టాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు ఆలస్యంగా రావడం వల్ల ధాన్యం తడిసి నాణ్యత తగ్గిపోతుందని, దీంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. వెంటనే లారీలు పంపించి మొక్కజొన్నను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు, నిర్వాహకులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ధర్నా కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న , పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కూటమి సర్కారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడము లేదు..

- రెండేళ్ళు అయినా వృద్ధులకు ఎన్టీఆర్ బరోసా ఫెన్షన్ కోసము ఎదురు చూస్తున్న బాధితులు..
- మహిళలకు నెలకు 15 వందలు హామీ అమలు కాలేదు..
- పెట్రోలు డీజల్ ,వంట గ్యాస్ ధరలు పెంచి బడుగు బహీన వర్గాలు పై ధరలు భారము పెంచారు..
- వెంట గ్యాస్ సిలిండర్ ధర పెంచారు.. సరఫరా లేక ఇక్కడ కట్టెలతో వంటలు చేస్తున్నాం.
- బడుగు బహీన వర్గాలు బతుకులు పై అర్థిక దోపిడి చేస్తున్నారు..
- నిరుద్యగులు భృతి ఎప్పుడూ ఇస్తారో తెలియని పరిస్థితి..
- ఉద్దాన బాదితులు సంఘము అవేదన









**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రజలు గత ప్రభుత్వము పాలన కంటే మరింత మంచి. పాలన చేస్తారని ఆశతో.. కూటమి సర్కారు ఎన్నికల్లో గెలిపించా మని ఓట్లేసిన ప్రజలు అవేదన వ్యక్తము చేస్తున్నారు.తీర గెలిచాక ఇచ్చిన హామీలుఅమలు చేయకుండా ఓట్లు వేసిన వారికి మొండి చేయి చూపించారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలులో ముఖ్యమైన అయినది.అయిన మహిళలకు నెలకు 15 వందలు హామీ ఇంతవరకు అమలు చేయలేదని లేదని పలువురు మహిళా సంఘాలు పేర్కొంటున్నారు.అలాగే రెండేళ్లుగా 60 ఏళ్ల దాటినా వృద్దులకు ఎన్టీఆర్ బరోసా ఫెన్షన్ కోసము ఎదురు చూస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయం తెలిసిందే.. అయినా ఇంతవరకు వయో వృద్దులకు ఎన్టీఆర్ బరోసా ఫెన్షన్ పథకం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.. పేద మధ్యతరగతి ప్రజలకు ఇళ్ళు లేని వారికి ఇంటి జాగాలు ఇస్తామని ఇచ్చి అన్ని రకాల కాగితాలు తీసుకున్నారు.సర్వే తప్ప ఆచరణలో అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని బాధితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. తమను గెలిపిస్తే నాణ్యమైన మద్యము తక్కువ ధరకు.అమ్ముతామని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు కావడము లేదని మద్యము ప్రియులు విచారము వ్యక్తము చేస్తున్నారు..ఇప్పటి కైన కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలన తీర్పు

- హత్య కేసులో 10 మందికి జీవిత ఖైదు.
- ఒక్కొక్కరికి రూ.6,500 జరిమానా.
- నేరం చేసినా ప్రతి ఒక్కరూ శిక్ష ద నుంచి తప్పించుకోలేరు.
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ గితే.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**జిల్లాలో సంచలనం సృష్టించిన హత్య కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో పది మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ సోమవారం తీర్పు ప్రకటించారు. అదనంగా ప్రతి నిందితుడికి రూ.6,500 జరిమానా విధించారు.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, “నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరు. శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం” అని స్పష్టం చేశారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

**ప్రేమ వ్యవహారం హత్యకు దారి**

బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణ చిన్న కుమారుడు మహేష్ అదే గ్రామానికి చెందిన యువతితో ప్రేమలో ఉన్నాడు.ఈ విషయాన్ని వ్యతిరేకించిన అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి మహేష్ ఇంటిపై దాడికి దిగారు. కట్టెలు, ఇనుప రాడ్లతో కుటుంబ సభ్యులపై దాడి చేయడంతో మహేష్ తండ్రి తునికి లక్ష్మీనారాయణ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు.మృతుడి భార్య తునికి విజయ ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**శాస్త్రీయ ఆధారాలతో నేరం రుజువు**

అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ చార్జ్‌షీట్ దాఖలు చేయగా, అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో విచారణ సాగింది. కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరఫున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదనలు వినిపించారు.శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన కోర్టు నేరం రుజువైందని నిర్ధారించి పది మంది నిందితులకు జీవిత ఖైదు విధించింది.

**ఎస్పీ ప్రత్యేక అభినందనలు**

ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీ పెంట శ్రీనివాస్, సీఐలు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్సై రవీందర్ నాయుడు, ఎస్సై రమాకాంత్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, కోర్టు కానిస్టేబుళ్లు సరేష్, రాజేంద్ర ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ

- హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్







**జమ్మికుంట మే 18 (ప్రజావాణి):**కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కేంద్ర మంత్రివర్గం వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఒక కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి తన కొడుకును అధికార పార్టీ అండదండలతో కాపాడుకుంటున్నారని ఒక కుటుంబంలో కొడుకు చిన్న తప్పు చేస్తే కొట్టి దండిస్తాం అలాంటిది కేంద్ర మంత్రి స్థాయిలో లో ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సిన బండి సంజయ్ తన కొడుకు మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారని ఎఫ్ ఐ ఆర్ ఫైల్ అయిన కూడా అధికార బలంతో శిక్ష పడకుండా కొడుకును కాపాడుకుంటున్న తనకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని డిమాండ్ చేస్తూ వెళ్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారుఈ నిరసనలో పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు సర్పంచ్ లు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

# బండి సంజయ్ ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

- మంత్రి పదవిలో ఉంటే కేసును తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉంది
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య డిమాండ్



**చేవెళ్ళ మే 18 (ప్రజావాణి):**ఈరోజు చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ని 14 రోజులు రిమాండ్ కాకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే తగిన శిక్షను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని మంత్రి పదవిలో ఉంటే కేసును తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని తెలిపారు బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి బండి సంజయ్ కి అర్థం తెలుసా అని ప్రశ్నించారు అత్యాచారానికి గురైన అమ్మాయి ఫినాయిల్ తో సూసైడ్ చేసుకోవాలని అనుకుంటే బండి సంజయ్ ఫినాయిల్ రుచిఎలా ఉంది అనటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఎన్ ఎఫ్ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ కౌన్సిల్ సభ్యులు పాపయ్య పెంటయ్య బండఎలీషా సాయిలు పోచయ్య మల్లేష్ వినోద లలిత మీనాక్షి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

# పెద్ద వేడు గ్రామంలో అంగన్వాడీ భవనానికి స్లాబ్ పనులు ప్రారంభం

- అన్ని హామీలను నెరవేరుస్తాం సర్పంచ్ రాజ సులోచన
- గ్రామ అభివృద్ధే నా ధ్యేయం అని స్పష్టం



**షాబాద్, మే 18( ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని పెద్ద వేడు గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం భవనానికి స్లాబ్ పనులను గ్రామ సర్పంచ్ రాజ సులోచన పర్యవేక్షించారు.గ్రామంలోని చిన్నారులకు మెరుగైన సౌకర్యాలతో కూడిన అంగన్వాడీ భవనం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజ సులోచన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.అంగన్వాడీ భవనం పూర్తయిన తర్వాత చిన్నారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా మరియు పోషకాహార సేవలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని రాజ సులోచన వెల్లడించారు.గ్రామస్తులు సర్పంచ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో చక్కటి దేవేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సహృదయ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన కోర్టు కార్యదర్శి...

- ఆనాధ వృద్దులతో ముఖాముఖిలో వి. మాధవిలత.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 18:**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవి లత సోమవారం రోజు రాయగిరి లోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులను ముఖాముఖి జరిపి ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతుల గురించి సమీక్షించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధులకు ఆశ్రమం ముందు గల స్థలంలో సరైన నీడ కై షెడ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కోవాలని నిర్వాహకులకు సూచనలు చేసారు. తదుపరి భువనగిరిలోని గ్రేస్ బాలల హోం ను సందర్శించి , ఈ వేసవి సెలవులలో బాలలకు వివిధ స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# నీటి గొడవలో మహిళకు తీవ్ర గాయాలు

- 108లో ఆసుపత్రికి తరలింపు



**చెన్నారావుపేట మే 18 ప్రజావాణి :**చెన్నారావుపేట మండల పరిధిలోని కుర్రతండాలో నల్లాల బావి గేటువాలు తిప్పే క్రమంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవలో బోడ కంసాలి(40) అనే మహిళ తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారంతో చెన్నారావుపేట 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి కొర్ర అనిత వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రురాలికి సమయానికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# శ్రీశైల దేవస్థానం లోని గిరిజనులకు డార్మెంటరీ వసతి కల్పించాలి



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 18 (ప్రజావాణి )** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనార్థం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన భక్తులు తరలివస్తుంటారు. ఇక్కడికి వచ్చే పేద గిరిజన భక్తులకు వసతి దొరకక, ప్రైవేట్ హోటళ్లలో భారీగా ఖర్చు పెట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, నిరుపయోగంగా ఉన్న గిరిజన భవనాన్ని గిరిజన భక్తుల కోసం డార్మెంటరీ వసతి సముదాయం గా మార్చాలని స్థానిక గిరిజన సంఘాలు మరియు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.”అధికారులు స్పందించి ఈ భవనాన్ని డార్మెంటరీగా మారిస్తే.. దూరప్రాంతాల నుంచి వచ్చే గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వ ఆస్తి కూడా వృథా కాకుండా ఉంటుంది.”గిరిజన నాయకులు రాములు నాయక్, బద్రి నాయక్, లాలూ నాయక్, సక్రు నాయక్...

# గాలి దుమారంతో చెట్లు కూలి రాకపోకలకు అంతరాయం





**మన సమగ్ర ప్రజావాణిమే 18 చింతకుంట సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**ఈదురుగాలులు, దుమారంతో ప్రాంతంలో పలుచోట్ల చెట్లు రహదారులపై కూలిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతసేపు రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత రహదారులపై చెట్లు అడ్డంగా పడటంతో బస్సులు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి. స్థానికులు, సిబ్బంది కలిసి చెట్లను తొలగించే పనులు చేపట్టారు. వాతావరణ మార్పులతో గాలివానలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ చెట్ల కింద నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఉద్యమ స్ఫూర్తితో ముందుండే నాయకుడు రవి అస్వస్థత

- ధర్నా కార్యక్రమంలో అస్వస్థత కు గురి.
- ఆరోగ్య పరిస్థితి నిలకడకుందని తెలిపిన వైద్యులు.




**సిరిసిల్ల /ప్రజావాణి :** బి ఆర్ఎస్, బిజెపి శ్రేణుల ఘర్షణ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సిరిసిల్లలో నిర్వహించిన ధర్నా ఘర్షణ లో విద్యార్థుల సమస్యలపై ఎప్పుడూ గళమెత్తే భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కింద పడిపోయారు.ఆయన అస్వస్థతకు గురవడంతో అక్కడ ఉన్న పోలీసులు, పార్టీ నాయకులు వెంటనే స్పందించి సమీప హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతుండగా, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.విద్యార్థి ఉద్యమాల్లో ఎల్లప్పుడూ చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న రవి గౌడ్ ఆరోగ్యంపై సమాచారం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు హాస్పిటల్‌కు చేరుకుని పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# ఇల్లా గౌరమ్మ కుటుంబానికి కంది కృష్ణ చైతన్య పరామర్శ

- 50 కేజీల బియ్యం అందజేత



**చెన్నారావుపేట మే 18 ప్రజావాణి:**కాంగ్రెస్ నాయకులు ఇల్లా రవి తల్లి గౌరమ్మ ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆయన బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టకాలంలో అధైర్యపడొద్దని, అండగా ఉంటామని మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డ్ మెంబర్ లక్క రాజు, కుండే కట్టయ్య, కాంగ్రెస్ నాయకులు కంది రవి చైతన్య రెడ్డి,రాజు, మరాటి రాజు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా సుదర్శన్



**చెన్నారావుపేట మే 18 ప్రజావాణి :**జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన నమస్తే ఇందూర్ రిపోర్టర్ కూస సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం తన శక్తివంచన లేకుండా నిరంతరం కృషి చేస్తానని సుదర్శన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నూతన అంబేత్కర్ భవనానికి భూమి పూజ



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్ మే 18:**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం కర్జపల్లి గ్రామంలో నూతన అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసన మండలి సభ్యులు దండే విఠల్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ భవనాల నిర్మాణం ద్వారా యువతకు ఆయన ఆలోచనలు మరింత చేరువవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ధోని రవీందర్, పారిగామ్ గ్రామ సర్పంచ్ కొండగూర్లే శారదా కొండయ్య, ఉడ్కులీ సర్పంచ్, వీరవల్లి ఉప సర్పంచ్ సత్పుతే భరత్, ఎస్సి కమిటీ అధ్యక్షులు దేవుగాడే మారుతీ, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అమెనుద్దీన్, దుర్గం ప్రవీణ్, దుర్గం శంకర్, కర్జపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం గౌతమ్, వార్డు సభ్యులు గౌరు బాయి, శారద తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోడుప్పల్ సర్కిల్ ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

- బోడుప్పల్- చెంగిచెర్ల ప్రాంత అభివృద్ధి అంశాలపై వినతిపత్రం అందజేత...
- సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కమిషనర్



**మేడిపల్లి మే 18( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల, బోడుప్పల్ ప్రాంత సమస్యలపై మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డిని కలిశారు.ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కమిషనర్ తో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చెంగిచెర్ల,బోడుప్పల్ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీ, పారిశుద్ధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**చిగురుమామిడి, మే 18 (మన ప్రజావాణి ప్రతినిధి):**రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కొత్తపల్లి వద్ద అపూర్వ స్వాగతం లభించింది. సోమవారం రోజున చిగురుమామిడి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాసంచా కాలుస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు భారీ కేరింతల మధ్య సంబరాలు నిర్వహించారు. కొత్తపల్లి ప్రాంతం నినాదాలతో మార్మోగింది.
ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో హౌజ్‌ఫెడ్ చైర్మన్‌గా సేవలందించిన అనుభవం, మాజీ



ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ వారసత్వం, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన నియామకం సామాజిక వర్గానికి గౌరవప్రదమని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, మున్నూరు కాపుల సంక్షేమం కోసం శ్రీరామ్ చక్రవర్తి మరింత సమర్థంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సామాజిక వర్గానికి, పార్టీకి అంకితభావంతో పనిచేసే నాయకుడికి కీలక పదవి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, రాష్ట్ర బి సి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘన స్వాగత కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ,మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం మండల మరియు గ్రామ కమిటీల ప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు

**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 18 (ప్రజావాణి ):**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (18.05.2026) కళాంజలి నృత్యనికేతన్ డాన్సు అకాడమీ, పశ్చిమగోదావరి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో విఘ్నరాజంభజే, భో..శంభో, మూషికవాహన, నమశ్శివాయతే, అయిగిరినందిని, శివలీలలు తదితర గీతాలకు జ్యోతిస్వరూప, హేమశ్రీ, నందిని, లక్ష్మీ కుందన, మనస్వి, వేదశ్రీవర్ష, అంజలి, మేఘనప్రియ, కావ్య, ప్రతిమ, దీక్షిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు







ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఉప్పరపల్లి, కోనాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి
- పీఏసీఎస్ చైర్మన్ చింతకింది వంశీ
- ఏ గ్రేడ్ రకం వరి ధాన్యం క్వింటాకు రూ. 2,389 రూపాయలు
- బి గ్రేడ్ రకం వరి ధాన్యం మద్దతు ధర క్వింటాకు రూ. 2,369 రూపాయలు




**చెన్నారావుపేట మే 18 ప్రజావాణి :**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ పరిధిలోని ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల సంస్థ ద్వారా, సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చింతకింది వంశీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ చింతకింది వంశీ మాట్లాడుతూ.. ఇరు గ్రామాల రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ ఏడాది వరి ధాన్యానికి పక్కాగా మద్దతు ధరలను నిర్ణయించిందని పేర్కొన్నారు. అందులో భాగంగా ?ఏ గ్రేడ్ రకం వరి ధాన్యం మద్దతు ధర క్వింటాకు రూ. 2,389 ?బి గ్రేడ్ రకం వరి ధాన్యం మద్దతు ధర క్వింటాకు రూ. 2,369 ఈ ధరల ప్రకారం రైతుల నుంచి పారదర్శకంగా ధాన్యం సేకరిస్తామని ఆయన వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎండబెట్టి, నాణ్యతా ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని అధికారులు సూచించారు.?ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ చిట్టె రవి, డైరెక్టర్ ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనితమొగిలి, ఏఈఓ శశి కుమార్, సెంటర్ ఇంచార్జీలు మాసాడి రమేష్, జంగిలి ప్రవీణ్,ఉప సర్పంచ్‌లు మండల నరసింహారావు, మంతుర్తి అన్వేష్, వార్డు సభ్యులు ఉప్పునూతల లింగమూర్తిచారి, కొల్లూరి మల్లయ్య, వట్టి తిరుపతి రెడ్డి, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అనుముల రవి, నాయకులు ఆవుల రాములు, కల్లేపు రాజశేఖర్, అందే వెంకట్రాములు, వట్టే శ్రీను, సొసైటీ సిబ్బంది శ్రీను, సలీం, రాఘవులు మరియు రైతులు రహిమోదీన్, సాంబయ్య, ప్రభాకర్, రాజు, సునీల్, రంజిత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాట్యమండలి మేడ్చల్ జిల్లా 4వ,మహాసభలను జయప్రదం చేయండి

- 4వ మహాసభ గోడపత్రిక విడుదల



**మేడిపల్లి మే 18( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ ఇందిరానగర్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి కె ప్రమీల ఆధ్వర్యంలో ప్రజానాట్య మండలి మేడ్చల్ జిల్లా 4వ, మహాసభ జయప్రదం చేయాలని గోడపత్రిక విడుదల చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొని,ఈ సందర్భంగా కే ప్రమీల మాట్లాడుతూ కళ కళ కోసం కాదు.కళ ప్రజల కోసం,ప్రజా చైతన్యం కోసం అని మొట్టమొదట నినదించింది ప్రజానాట్య మండలి.దేశంలోని కళాకారులందరి సమీకరించి కళారూపాలద్వారా స్వాతంత్రోద్యమంలో, విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నేటి తెలంగాణ పోరాటంలో పాలోని ప్రజలను చైతన్యవంతం చేసింది. తెలంగాణ ప్రజా నాట్యమండలి, తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలి ప్రజానాట్య మండలి ఒక మలుపు తీసుకొచ్చింది.కళ ప్రజల కోసం అనే తన ఆశయాన్ని వివిధ కళారూపాలకు,నిత్య జీవిత సమస్యలను, ఇతివృతాలుగా చేసి ప్రజలను చైతన్యవంతం చేసింది.ఆ క్రమంలోనే మాభూమి,ముందడుగు, పరివర్తన, సామాజిక తెలంగాణ మొదలగు నాటకాలు జీవ కలైన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జనరంజకంగా చేసి ప్రదర్శనలు ఇచ్చింది. ఫలితమే నేటి వెలుగులో ఉన్న బుర్రకథ,ఒగ్గుకథ,పల్లె సుద్దులు,వీధి నాటకాలు మొదలగు కళారూపాలు వెలికితీసింది. ప్రజానాట్య మండలి చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని తన కళారూపాల ద్వారా నీడలా పని చేసింది.తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనీ కళాలు గళాలు తమ వీపు పై లాఠీ దెబ్బలు,డప్పు చప్పుళ్లుగా చేసి ప్రజల ఉత్తేజపరచి చైతన్యవంతులుగా చేసింది. అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి,జి నాగరాజు, మండల కౌన్సిల్ సభ్యులు కే మహాలక్ష్మి, రమాతార, సైదమ్మ, బాపు రాజు,ఎండి అన్వర్,ఇస్తారి,సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి.

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,మే 18:**వికారాబాద్ జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు.సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్ట్రేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన"ప్రజావాణి"కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు.ఆర్డీఓ,తహసిల్దార్ల పరిధిలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు,ఆసరా పెన్షన్లు,రేషన్ కార్డులు,గృహనిర్మాణం,వ్యవసాయం,ఉపాధి,జిల్లా పంచాయతీ,భూ సర్వే తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై దృష్టి పెట్టాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా 151 దరఖాస్తులు వచ్చాయని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,జెడ్పీ సీఈఓ సుధీర్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధోని ఫ్యాన్స్‌కు మరోసారి నిరాశ



ఐపీఎల్ 2026లో భాగంగా నేడు మరో హై వోల్టేట్ మ్యాచ్ జరుగుతోంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సీఎస్కే తలపడుతోంది. ఇక టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే సీఎస్కే అభిమానులకు ఈసారి కూడా నిరాశే మిగిలింది. ఎంఎస్ ధోనీ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని కెప్టెన్ రుతురాజ్ స్పష్టం చేశాడు. ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడం వల్లే ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని రుతురాజ్ తెలిపాడు. ఈ రోజు తాము గెలుస్తామని, తదుపరి మ్యాచ్‌కు ధోనీ కోలుకుని తిరిగి జట్టులోకి వస్తాడని ఆశిస్తున్నట్లు కెప్టెన్ పేర్కొన్నాడు. ఈ క్రమంలో ధోనీ టీ20 రిటైర్మెంట్‌కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అయితే చెన్నై చేపాక్ వేదికగా జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగి సొంత అభిమానుల ముందు ధోనీ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ధోనీ మాట్లాడిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. అందులో ధోనీ 'చెన్నైలోనే నా ఆఖరి టీ20 మ్యాచ్ ఉంటుంది' అని అన్నాడు. దీంతో అది నిజం కానుందని అంటున్నారు. 'పక్కా ప్లానింగ్‌తోనే నా క్రికెట్ కెరీర్‌ను ఉంటుంది. ఇంటర్నేషనల్ లెవెల్‌లో నా చివరి మ్యాచ్ రాంచీలో ఆడాను. అలాగే ఆఖరి టీ20 మ్యాచ్‌ను చెన్నైలోనే ఆడతాను కావొచ్చు. అది ఇప్పుడేనా లేదా ఐదేళ్ల తర్వాతనా అనేది చెప్పలేను!'అని ధోనీ 2021లో సీఎస్కే ఫ్రాంచైజీ నిర్వహించిన ఈవెంట్‌లో అన్నాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇదిలా ఉండగా, ధోనీకి సంబంధించిన ఒక కొత్త వీడియో సైతం నెట్టింట వైరల్‌గా మారింది. అందులో ధోనీ ఎన్‌ఎస్‌జీ కమాండర్స్‌తో మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఫుడ్ ప్లేట్ చేతిలో పట్టుకొని ఉన్న ధోనీ అందులో 'నేను ఫిట్‌గా కనిపిస్తున్నానా' అని ఎన్‌ఎస్‌జీ కమాండర్‌ను నవ్వుతూ అడుగుతాడు. దీంతో తాను ఫిట్‌గానే ఉన్నానని ఇలా ఫ్యాన్స్‌కు చెప్పాడని, రిటైర్మెంట్‌లాంటివి ఏమీ లేవని హింట్ ఇచ్చాడంటూ ఫ్యాన్స్ వాదిస్తున్నారు. అయితే సన్‌రైజర్స్‌తో సోమవారం చెన్నై వేదికగానే మ్యాచ్ ఉంది. ఈ సీజన్‌లో సీఎస్కేకు ఇదే హోం గ్రౌండ్‌లో లాస్ట్ మ్యాచ్. దీంతో ధోనీ గతంలో చెప్పిన రిటైర్మెంట్ టైమ్ ఇప్పుడే వచ్చేసిందా అంటే నెటిజన్లు ఔను అనే అంటున్నారు. ప్రస్తుతం 44ఏళ్లు ఉన్న ధోనీ వచ్చే సీజన్‌దాకా ఫిట్‌నెస్ కాపాడుకోగలడా అనేది కచ్చితంగా చెప్పలేం. ఇక ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి కూడా సడెన్‌గా వీడ్కోలు చెప్పి అందర్నీ షాక్‌కు గురి చేసిన తలా ఇప్పుడు ఐపీఎల్ నుంచి కూడా తప్పుకొని మరోసారి అభిమానులకు షాక్ ఇస్తాడా అనేది వేచి చూడాలి!

# కోల్‌కతా మేనేజ్‌మెంట్‌పై బీసీసీఐ సీరియస్!



ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ కీలక ఘట్టానికి చేరుకుంటున్న వేళ కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు మేనేజ్‌మెంట్‌ను ఒక సరికొత్త వివాదం చుట్టుముట్టింది. శనివారం గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గాయంతో తీవ్రంగా ఇబ్బంది పడినప్పటికీ, అతనితో బలవంతంగా మ్యాచ్‌ను కొనసాగించడం ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫ్రాంచైజీల గెలుపోటముల కంటే దేశీయ ఆటగాళ్ల ఫిట్‌నెస్, భద్రత ముఖ్యమని భావించే భారత క్రికెట్ నియంత్రణ మండలి, ఈ వ్యవహారాన్ని చాలా తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సమయంలో వరుణ్ చక్రవర్తి పాదానికి గాయమైంది. సాధారణంగా ఆటగాడికి గాయమైతే వెంటనే మైదానం వెలుపలికి పంపి ఫిజియో పర్యవేక్షణలో ఉంచాలి. కానీ కేకేఆర్ కెప్టెన్ మరియు మేనేజ్‌మెంట్ మాత్రం వరుణ్ చక్రవర్తితో అతని నాలుగు ఓవర్ల పూర్తి కోటాను వేయించింది. బంతిని విసిరిన ప్రతిసారీ, రనప్ సమయంలోనూ వరుణ్ తీవ్రమైన నొప్పితో నడవలేక ఇబ్బంది పడటం లైవ్ టెలికాస్ట్ వీడియోల్లో స్పష్టంగా కనిపించింది. సోషల్ మీడియాలో ఈ వీడియో క్లిప్స్ వైరల్‌గా మారడంతో, కేకేఆర్ జట్టు మేనేజ్‌మెంట్ కేవలం మ్యాచ్ గెలవడం కోసమే ఆటగాడి కెరీర్‌ను రిస్క్‌లో పడేసిందంటూ నెటిజన్లు, మాజీ క్రికెటర్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఉన్నతాధికారులు మరియు నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. వరుణ్ చక్రవర్తి బీసీసీఐ కేంద్ర కాంట్రాక్టు ( లో ఉన్న ఆటగాడు. బోర్డు నిబంధనల ప్రకారం.. కేంద్ర కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు ఐపీఎల్ సమయంలో ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేదా గాయాలు తలెత్తినా ఫ్రాంచైజీలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. గాయం తీవ్రతను దాచిపెట్టి లేదా నొప్పిని భరిస్తూ ఆటగాళ్లను మైదానంలోకి దించడం నిబంధనలకు విరుద్ధం. రాబోయే అంతర్జాతీయ సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని, ఆటగాళ్ల 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్'ను పర్యవేక్షించే బాధ్యత ఎన్‌సీఏ పరిధిలో ఉంటుంది. ఈ నేపథ్యంలో కేకేఆర్ ఫ్రాంచైజీ వరుణ్ చక్రవర్తి శారీరక ఫిట్‌నెస్‌ను నిర్లక్ష్యం చేయడంపై బోర్డు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు అంతర్గత సమాచారం. బీసీసీఐ జోక్యం చేసుకోవడం మరియు బోర్డు నుండి గట్టి హెచ్చరికలు రావడంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ మేనేజ్‌మెంట్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి పాదానికి తగిలిన గాయం మరింత తీవ్రం కాకుండా ఉండేందుకు, అతనికి రాబోయే కొన్ని మ్యాచ్‌ల పాటు పూర్తి విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో కేకేఆర్ ఆడబోయే తదుపరి కీలకమైన మ్యాచ్‌కు వరుణ్ చక్రవర్తి ప్లేయింగ్ ఎలెవన్ (తుది జట్టు) కు దూరం కావడం దాదాపు ఖాయమైంది.

# రవీంద్ర జడేజా ఆడకపోవడంపై విమర్శలు



ఐపీఎల్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌కు రాజస్థాన్ రాయల్స్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆడకపోవడం ఇప్పుడు అనేక ప్రశ్నలు, అనుమానాలకు తావిచ్చింది. హాట్ డిబేట్ కు తెర తీసింది. ప్లేఆఫ్స్ చేరాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్ కు దుమ్మా కొట్టడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. మేనేజ్మెంట్ వ్యూహాత్మకంగా అతన్ని తప్పించిందా అనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. రవీంద్ర జడేజా ఆడకపోవడం పట్ల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ ఈ అనుమానాలు లేవనెత్తారు. అతను ఎందుకు దూరమయ్యాడని ప్రశ్నించారు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ కారణంగా రవీంద్ర జడేజా విశ్రాంతి తీసుకుంటున్నాడని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ చెప్పినప్పటికీ, దీనికి వేరే కారణం ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ అనేది సమస్యే కాదని తేల్చి చెప్పారు. రవీంద్ర జడేజాకు ఏం జరిగిందో తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది. చిన్నపాటి సమస్యకు అతను మ్యాచ్ నుంచి తప్పుకోడు. విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా పనిభార నిర్వహణ పేరు చెప్పడం వింత. అతనికి ఏదో సమస్య ఉందనేది స్పష్టం. అతను మ్యాచ్ ఆడాలని కోరుకుంటున్నా.." అని పేర్కొన్నారు. బ్యాటింగ్ పతనం కాకుండా జడేజా అడ్డుకునేవాడని, మిచెల్ స్టార్క్‌పై భారీ షాట్లతో ఎదురుదాడికి దిగేవాడని తేల్చి చెప్పారు. ఎడమచేతి స్పిన్ బౌలర్ కావడం వల్ల పరుగులను కూడా కట్టడి చేసేవాడని వివరించారు. రియాన్ పరాగ్ కెప్టెన్సీని కూడా మైఖేల్ వాన్ తప్పుబట్టారు. ఢిల్లీ ఛేజింగ్‌లో 18వ ఓవర్‌లో పార్ట్‌టైమ్ స్పిన్నర్ డొనోవన్ ఫెరీరాను బౌలింగ్‌కు దించడాన్ని వాన్ విమర్శించారు. "డొనోవన్ ఫెరీరాను బౌలింగ్ చేయించిన వ్యూహాత్మక నిర్ణయాన్ని నేను ప్రశ్నించాల్సిందే. ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారని భావించి పార్ట్‌టైమ్ ఆఫ్-స్పిన్నర్‌ను ప్రవేశపెట్టారా అది

# మరో కొత్త టీం ఎంట్రీకి రంగం సిద్ధం..

పురుషుల ఐపీఎల్ టోర్నమెంట్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచి, అశేష అభిమాన గణాన్ని సంపాదించుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పుడు మహిళల క్రికెట్ వైపు అడుగులు వేస్తోంది. తమిళనాడు గ్లోబల్ టూరిజం సదస్సులో సిఎస్‌కె ప్రధాన కార్యనిర్వాహక అధికారి కాశీ విశ్వనాథన్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. పురుషుల క్రికెట్ తర్వాత ఫ్రాంచైజీ విస్తరణలో భాగంగా తాము మహిళల క్రికెట్‌కే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే డబ్ల్యూపీఎల్‌లో ఒక జట్టును సొంతం చేసుకోవడానికి ప్రణాళికలు రచిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మహిళల లీగ్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి ప్రముఖ ఐపీఎల్ జట్లు ఇప్పటికే తమ మహిళా జట్లను విజయవంతంగా నడుపుతున్నాయి. వీటికి తోడు యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ కూడా లీగ్‌లో భాగస్వాములుగా ఉన్నాయి.

ఇప్పుడు ఈ జాబితాలోకి చెన్నై సూపర్ కింగ్స్ కూడా చేరితే లీగ్ స్థాయి మరింత పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. చెన్నై జట్టుకు ఉన్న అపారమైన అభిమాన బలం (ఎల్లో ఆర్మీ) మహిళల లీగ్‌కు కూడా తోడైతే, మైదానాలు పసుపు రంగుతో కళకళలాడటం ఖాయం. మహిళల లీగ్‌లోకి ప్రవేశించడంపై కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. యాజమాన్యం ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని, అత్యంత సుస్థిరమైన, వ్యూహాత్మకమైన విధానంలోనే ముందుకు వెళ్తామని చెప్పారు. క్రీడారంగంలో దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆటగాళ్లకు అండగా నిలబడటం చెన్నై సంస్కృతి. అదే పద్ధతిని మహిళల క్రికెట్‌లోనూ కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ ఆశలు సజీవం



ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాజస్థాన్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 8 వికెట్లకు 193 పరుగులు చేసింది. ఢిల్లీ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరింది. 5 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసి 4 బాల్స్ మిగిలి ఉండగానే ఛేజ్ చేసి గెలిచింది. ఈ విజయంతో ఢిల్లీ ప్లేఆఫ ఆశలు కొనసాగుతున్నాయి. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో వైభవ్ సూర్యవంశి 21 బాల్స్‌లో 5 ఫోర్లు, 3 సిక్సులు కొట్టి 46 పరుగులు చేశాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ 26 బాల్స్‌లో 3 ఫోర్లు, 5 సిక్సులతో 51 రన్స్ చేశాడు. ధ్రువ్ జురెల్ 40 బాల్స్‌లో 53 రన్స్ సాధించాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ లోని మిచెల్ స్టార్క్ 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి, 4 వికెట్లు తీసి రాజస్థాన్ మ్యాచ్‌ను తిప్పికొట్టాడు. అతను 14.2వ ఓవర్‌లో పరాగ్, 14.3లో డోనవన్ ఫెరీరా, 14.5లో రవి సింగ్ వికెట్లు పడగొట్టి హ్యాట్రిక్‌లాంటి ప్రదర్శన చేశాడు. లుంగి ఎన్‌గిడి 2 వికెట్లు, మధవ్ తివారి 2 వికెట్లు సాధించారు. రాజస్థాన్ ఇన్నింగ్స్ చివరి ఓవర్లలో ధమాల్ అంది. ఢిల్లీ ఛేజ్‌లో అభిషేక్ పోరెల్ 31 బాల్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి 51 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ 42 బాల్స్‌లో 1 ఫోరు, 3 సిక్సులు కొట్టి 56 పరుగులతో అద్భుత ఆరంభం ఇచ్చారు. కెప్టెన్ ఆక్సర్ పటేల్ 19 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. ఇతరులు కీలక సహకారం అందించారు. జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు తీసినా ఢిల్లీ స్థిరంగా ఛేజ్ పూర్తి చేసింది. అశుతోష్ శర్మ చివరి ఓవర్లలో సిక్స్‌తో మ్యాచ్‌ని ముగించాడని ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో తెలిపింది. ఆక్సర్ పటేల్ (ఢిల్లీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అరుణ్ జైట్లీ స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది, కానీ స్టార్క్ లాంటి బౌలర్లు డెత్ ఓవర్లలో ప్రభావం చూపారు. వాతావరణం హాట్ ఒ డ్రైగా కనిపించింది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ 13 మ్యాచుల్లో 6 విన్నింగ్స్‌తో 12 పాయింట్లు సాధించి 7వ స్థానంలో ఉంది. రన్ రేట్ -0.871. రాజస్థాన్ రాయల్స్ 12 పాయింట్లతో 6వ స్థానంలో ఉంది. ఈ జట్టు 12 మ్యాచ్‌లు ఆడి 6 గెలిచింది. రాజస్థాన్ బ్యాటింగ్ ఆరంభంలో బాగుంది కానీ మిడిల్ ఓవర్లలో.. స్టార్క్ స్టార్మ్ ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తియ్యడం వల్ల చిక్కుల్లో పడింది. ఢిల్లీ బ్యాటింగ్ డెప్త్, ఫినిషింగ్ సామర్థ్యం గెలుపును తెచ్చిపెట్టాయి. రెండు జట్ల మధ్య పోటీ తీవ్రంగా కనిపించింది.

# ఐపీఎల్ 2008 సీజన్‌లో మెరుస్తున్న కుర్రాళ్లు

ఐపీఎల్ చరిత్రలో కొందరు ఆటగాళ్లు వన్ సీజన్ వండర్స్‌లా మిగిలిపోయారు. ఒక్క సీజన్ అద్భుత ప్రదర్శన చేసి, తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నా.. ఆ తర్వాత ఫామ్ కోల్పోయి అదృశ్యమయ్యారు. అలాంటి ఆటగాళ్లపై ఓ లుక్కెద్దాం. ఐపీఎల్ 2008 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ స్వప్నిల్ అస్నోద్కర్ అసాధారణ బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. దూకుడైన బ్యాటింగ్‌తో 9 మ్యాచ్‌ల్లో 311 పరుగులతో టాక్ ఆఫ్ ది నేషన్‌గా నిలిచాడు. సౌతాఫ్రికా ప్లేయర్ గ్రేమ్ స్మిత్‌తో కలిసి అదిరిపోయే ఆరంభాలు అందించి రాజస్థాన్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, ఆ తర్వాత మూడు సీజన్లలో దారుణంగా విఫలమై కనుమరుగయ్యాడు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ ప్లేయర్ పాల్ వాల్తాటీ కూడా ఒక్క సీజన్‌లోనే మెరిసాడు. 2011లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 63 బంతుల్లో 123 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో యశస్వి జైస్వాల్ ఆ రికార్డ్ బద్దలు కొట్టేవరకు ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా వాల్తాటీ కొనసాగాడు. ఈ సెంచరీ తర్వాత.. డెక్కన్ ఛార్జర్స్‌పై 75 పరుగులతో పాటు నాలుగు వికెట్లు తీసి ఆల్‌రౌండర్‌గా సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ప్రదర్శనతో పంజాబ్ జట్టులోకి వచ్చిన వాల్తాటీ.. ఐపీఎల్ 2011 సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 463 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2012 సీజన్‌లో మణికట్టు గాయంతో ఫామ్ కోల్పోయిన వాల్తాటీ ఆ తర్వాత కనురుగయ్యాడు. కేకేఆర్ ప్లేయర్ మన్విందర్ బిస్లా కూడా ఐపీఎల్ 2012 సీజన్‌లో దుమ్మురేపి ఆ తర్వాత పత్తా లేకుండా పోయాడు. ఐపీఎల్ 2012 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి కేకేఆర్ టైటిల్ గెలవడంతో మన్విందర్ కీలక పాత్ర పోషించాడు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌ల్లో 213 పరుగులు చేసిన మన్విందర్ బిస్లా.. ఫైనల్లో 48 బంతుల్లో 89 పరుగులు చేసి కేకేఆర్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. ఐపీఎల్ ఫైనల్లో అత్యధిక పరుగులు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రికార్డు సాధించాడు. ఇప్పటి ఈ రికార్డ్ చెక్కుచెదరకుండా ఉంది. కానీ ఆ తర్వాత అతను ఆ జోరు కొనసాగించలేక ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2013 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున 41 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన ప్రవీణ్ తాంబే.. అతిపెద్ద వయస్సుడైన ఆటగాడిగా రికార్డ్ సాధించాడు. ఎలాంటి ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం లేని అతన్ని రాహుల్ ద్రవిడ్ గుర్తించి అవకాశం కల్పించాడు. డీవై పాటిల్ మైదానంలో సంధాన అధికారిగా పనిచేసిన తాంబే.. అక్కడి మ్యాచ్‌ల్లో బ్యాటర్లను ఇబ్బంది పెట్టి రాజస్థాన్ స్కౌట్స్‌ను ఆకట్టుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన జనిక్ సినర్

## ఇటాలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవ

ఇటలీ టెన్నిస్ స్టార్ జనిక్ సినర్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఇటాలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో తాజాగా జరిగిన ఫైనల్‌లో ప్రపంచ నంబర్ వన్ సినర్, నార్వేకు చెందిన కాస్పర్ రూడ్‌ను 6-4, 6-4 తేడాతో వరుస సెట్లలో ఓడించాడు. దీంతో గత 50 ఏళ్లలో ఇటాలియన్ ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ పురుష ఆటగాడిగా సినర్ రికార్డు కొట్టాడు. చివరిసారిగా 1976లో ఇటలీ ఆటగాడు అడ్రియానో పనట్టా ఈ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక టైటిల్ గెలిచిన అనంతరం సిన్నర్ మాట్లాడుతూ "ఈ ట్రోఫీ 50 ఏళ్ల తర్వాత ఇటలీకి తిరిగి వచ్చింది. ఇది నాకు, యావత్ దేశానికి ఎంతో ప్రత్యేకమైన క్షణం" అని వ్యాఖ్యానించాడు. రెండుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనలిస్ట్‌గా నిలిచిన కాస్పర్ ఈ ఫైనల్‌లో సినర్‌కు గట్టి సవాల్ విసిరాడు. మ్యాచ్‌లో అద్భుతమైన ఆరంభం చేసి, తొలుత ఆధిక్యం సాధించాడు. అయితే కరెక్ట్ టైమ్‌లో సినర్ కమ్‌బ్యాక్ ఇచ్చాడు. మ్యాచ్‌పై పూర్తి నియంత్రణ సాధిస్తూ, లీడ్‌లోకి దూసుకెళ్లాడు. అదే ఆధిక్యం కొనసాగిస్తూ మ్యాచ్‌లో విజేతగా నిలిచాడు. అయితే మ్యాచ్ అనంతరం రూడ్ మాట్లాడుతూ "ఈ ఏడాది నువ్వు సాధిస్తున్న విజయాలను వర్ణించడం కష్టం. చరిత్ర సృష్టించినందుకు అభినందనలు" అని సినర్‌కు శు భాకాంక్షలు తెలిపాడు. కాగా, కాస్పర్ రూడ్‌పై సినర్ 5-0 'హెడ్-టు-హెడ్' రికార్డుతో లీడ్‌లో ఉన్నాడు.



సినర్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా తన 29వ మ్యాచ్ గెలిచాడు. దీంతో ఈ ఏడాది క్లే కోర్టులలో తన రికార్డును 17-0 మెరుగుపర్చుకున్నాడు. ఇక ఇప్పుడు అందరి దృష్టి వచ్చే వారం ప్రారంభం కానున్న ఫ్రెంచ్ ఓపెన్‌పైనే ఉంది. ఆ టోర్నీలో సినర్ టైటిల్ ఫేవరెట్లలో ఒకడిగా బరిలోకి దిగనున్నాడు. కెరీర్‌లో అనేక రికార్డులు సాధిస్తున్న సినర్‌కు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ మాత్రం ఇప్పటిదాకా అందలేదు. గతేడాది ఫైనల్ దాకా వెళ్లినా, కర్లోస్ అల్కరాస్ చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచాడు. దీంతో ఈసారి ఎలాగైనా ఈ గ్రాండ్ స్లామ్ నెగ్గాలని భావిస్తున్నాడు. పురుషుల డబుల్స్ టైటిల్ కూడా ఇటలీనే కైవసం చేసుకుంది. ఈ విభాగంలో సిమోనే బెలోలి - ఆండ్రియా వావసొరి జోడీ పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో విజేతగా నిలిచింది. ఈ జోడీ మార్సెల్ గ్రానోలర్స్-హెూరాసియో జెబాల్లోస్‌పై 7-6 (8), 6-7 (3), 10-3 స్కోరుతో నెగ్గింది. ఒకే రోజు ఇలా రెండు విభాగాల్లో టైటిళ్లు దక్కించుకోవడంతో ఇటలీకి ఇది చిరస్మరణీయ సందర్భంగా మారింది. కాగా, 1960 తర్వాత రోమ్‌లో పురుషుల డబుల్స్ టైటిల్‌ను ఒక ఇటాలియన్ జోడీ గెలుచుకోవడం ఇదే మొదటిసారి.



# డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ

## రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేను ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

# మాటలతో కాదు ఆటతోనే..

## 'పెద్ది' ట్రైలర్ వచ్చేసింది..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ట్రైలర్ వచ్చేసింది. సోమవారం సాయంత్రం 4.05 గంటలకు ముంబయి వేదికగా గ్రాండ్‌గా విడుదలైంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ చూస్తుంటే థియేటర్లలో మెగా జాతర ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రామ్‌చరణ్ మేకోవర్, ఆయన నటన, డైలాగ్స్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న స్పోర్ట్స్ డ్రామాను దర్శకుడు బుచ్చిబాబు ఎంత ఎమోషనల్‌గా తెరకెక్కించారో ట్రైలర్ స్పష్టం చేస్తోంది. చరణ్ గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఆటగాడిగా ఎదగడం గమనించొచ్చు. ఏఆర్ రెహ్మాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రత్నవేలు విజువల్స్ ట్రైలర్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

రామ్‌చరణ్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు. నేను పోరాడాను సారు…" ఈ డైలాగ్ సినిమాలోని చరణ్ క్యారెక్టర్ తీవ్రతను, పోరాటాన్ని తెలియజేస్తోంది. "మాటలతో కాదు.. ఆటతో బరిలో గెలిచే మగతనం ఎవరికి ఉందో రమ్మను" అనే డైలాగ్ మాస్ ఆడియన్స్‌కు




గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.

మొత్తంగా 'పెద్ది' ట్రైలర్ సినిమాపై అంచనాలను ఓ రేంజ్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు మనసుకు హత్తుకునే ఎమోషన్స్ ఉన్న పక్కా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ మెటీరియల్‌లా ఇది కనిపిస్తోంది. జూన్ 4న థియేటర్లలో చరణ్ బాక్సాఫీస్ వేట ఎలా ఉండబోతుందో చూడాలి!

వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ రాజ్ కుమార్, జగపతి బాబు, ఉపేంద్ర లిమయే, కృతిశెట్టి, దివ్యేందు శర్మ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు

# టాక్సిక్ విడుదలలో మరింత జాప్యం

## కారణాలను వెల్లడించిన హీరో యశ్



యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్'. దీని విడుదల కోసం అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని రిలీజ్ విషయంలో హాలీవుడ్ తరహా ప్రణాళికలు ఫాలో అవుతున్నట్లు చెప్పారు. అది ఇక్కడి వాళ్లకు నచ్చకపోవచ్చని కానీ, తాను ఏం చేసినా అభిమానుల కోసమేనని అన్నారు. ఓ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ ఫొటోకు పోజిలిచ్చిన యశ్.. దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'టాక్సిక్' వాయిదాల గురించి మాట్లాడారు. ఆ సినిమా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కానుంది. మేం అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని విడుదలను ప్లాన్ చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం మేము తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలు, సాధారణంగా మన దేశంలో సినిమా విడుదల పద్ధతులకు పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇక్కడ ఎ ి ని వ ా న ం ప్రకటించినప్పటినుంచే ప్రమోషన్స్, మార్కెటింగ్ మొదలుపెడతారు. కానీ, 'టాక్సిక్' విషయంలో మేము హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం. మొదట సినిమాను మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాతే డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకుంటాం. ప్రస్తుతం నేను సినిమా విడుదల ప్రణాళికల పనుల్లోనే ఉన్నాను. ఈ పద్ధతి కచ్చితంగా అభిమానులకు నచ్చకపోవచ్చని అన్నారు. మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా వేశారు. తర్వాత ఈ తేదీకి కూడా రావడం లేదంటూ యశ్ పోస్ట్ పెట్టారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయిందని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేయాలనే ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.



# ఒంటరిగా ఉండేందుకు కూడా సిద్ధమే

## : సారా అలీ ఖాన్

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి, ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'పతి పత్ని ఔర్ వో దో' ఇటీవల మే 15న విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. నేటితరం ప్రేమకథలు, ఆధునిక వైవాహిక బంధాల్లో ఎదురయ్యే ఆచరణాత్మక సమస్యలను ఈ సినిమాలో ఎంతో ఆసక్తికరంగా చూపించడంతో ప్రేక్షకులకు ఇది బాగా కనెక్ట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సారా అలీ ఖాన్ పెళ్లి బంధంపై తనకున్న ప్రాక్టికల్ ఆలోచనలను, తన వ్యక్తిగత అభిప్రాయాలను ఎంతో ఓపెన్‌గా పంచుకున్నారు.తన వ్యక్తిగత జీవితంలో, చుట్టుపక్కల కొన్ని పెళ్లి బంధాలు విఫలమై విడిపోవడాన్ని కళ్లారా చూసిన సారా, వివాహం అనే వ్యవస్థను కేవలం ఊహల్లో చూసి తేలిపోనని స్పష్టం చేశారు. మనం పెరిగిన వాతావరణం, మన చుట్టూ చూసే సంఘటనల నుంచే మన ఆలోచనలు పుడతాయని పేర్కొంటూ, హడావుడిగా పెళ్లి చేసుకుని బాధపడే కంటే కాస్త సమయం తీసుకుని సరైన వ్యక్తి దొరికే వరకు వేచి చూడటం ఎంతో ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకవేళ తన జీవితంలోకి సరైన భాగస్వామి దొరకకపోతే, ఎవరికోసం తనను తాను మార్చుకోకుండా జీవితాంతం ఒంటరిగా ఉండటానికైనా సిద్ధమేనని సారా తెగేసి చెప్పారు.నన్ను ఎవరో వచ్చి సంపూర్ణురాలిగా చేయాల్సిన అవసరం లేదని, ఒక సంపూర్ణమైన మనిషిగా సొంతంగా ఎదగడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని సారా ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తనకంటూ ఉన్న ప్రత్యేక గుర్తింపును గౌరవిస్తూ, తన సంతోషాన్ని పంచుకునే వ్యక్తి దొరికినప్పుడే పెళ్లి గురించి ఆలోచిస్తానని చెబుతూ, ప్రస్తుతానికి మాత్రం తన పూర్తి దృష్టి కేవలం కెరీర్, సొంత ఎదుగుదల, సినిమాలపైనే ఉందని ఆమె క్లారిటీ ఇచ్చారు.

# కొరటాల, బాలయ్య కాంబో

## ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్



టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది.

# తమిళనాడు సినిమాటోగ్రఫీ మంత్రిగా రాజ్ మోహన్...

## విజయ్ నిర్ణయాన్ని తప్పుబట్టిన విశాల్!



తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తీసుకున్న ఓ నిర్ణయంపై ప్రముఖ నటుడు విశాల్ బహిరంగంగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన కేబినెట్‌లో సినిమాటోగ్రఫీ, ఫిల్మ్ టెక్నాలజీ శాఖను ఎగ్మోర్ ఎమ్మెల్యే రాజ్‌మోహన్‌కు కేటాయించడాన్ని విశాల్ తప్పుబట్టారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ చేశారు.

"సీఎం జోసెఫ్ విజయ్ మంత్రులకు శాఖలు కేటాయించడం సంతోషంగా ఉంది. కానీ, ఫిల్మ్ టెక్నాలజీ మంత్రిగా రాజ్‌మోహన్‌ను నియమించడం నిరాశపరిచింది," అని విశాల్ పేర్కొన్నారు. తమిళ చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాజ్‌మోహన్‌కు పెద్దగా అనుభవం లేదని, దశాబ్దాలుగా పరిశ్రమలో ఉన్న సీఎం విజయ్ ఈ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తాను రాజ్‌మోహన్‌ను కించపరచడం లేదని, ఇది కేవలం తన అభిప్రాయం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విశాల్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ తీసుకురావాలని, "ఒకే దేశం-ఒకే పన్ను" విధానం ప్రకారం సినిమాలపై స్థానిక సంస్థల పన్నును రద్దు చేయాలని, చిన్న సినిమాలకు ఇచ్చే సబ్సిడీని పెంచాలని కోరారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com